# కరీంనగర్ వార్త

సోమవారం, 01 ఆగష్టు, 2022 | 16 పేజీలు




రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ

## ఎడ్యూస్యూర్ మ్యాగజైన్‌లో జిల్లాకు పెద్దపీట

2వపేజీలో...



# రేషన్ కార్డుల పునరుద్ధరణకు గ్రీన్ సిగ్నల్

- కుటుంబాల స్థితిగతులపై సర్వే
- దుకాణాల నుంచి డేటా సేకరణ - పంచాయతీల్లో జాబితా ప్రదర్శన



**కరీంనగర్ బ్యూరో, జులై 31, ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాల్లో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న పేదలకు తిరిగి రేషన్ కార్డులు అందనున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్ల క్రితం అనర్హులను గుర్తించి రేషన్ కార్డులను రద్దు చేసింది. రద్దయిన వాటి స్థానంలో పునరుద్ధరణకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అర్హులుంటే గుర్తించే విధంగా ఇప్పటికే ఆయా ప్రాంతాల్లో క్షేత్రస్థాయి సర్వే నిర్వహిస్తుంది. తొలగించిన కార్డుల్లోని చిరునామాల ఆధారంగా తొలుత గ్రామాల్లో వీటిపై కసరత్తు జరుగుతుంది. ప్రతి ఇల్లు సందర్శన, తనిఖీల ఇబ్బందుల దృష్ట్యా రేషన్ దుకాణాల నుంచి డేటా సేకరణకు శ్రీకారం చుట్టారు. ప్రత్యేక బృందం ఆయా కుటుంబ స్థితిగతులను పరిశీలించి అర్హులని తేలితే రేషన్ కార్డులను పునరుద్ధరిస్తారు. రేషన్ కార్డుల రద్దుకు సంబంధించి ఇటీవల సుప్రీంకోర్టు సైతం తప్పు పట్టిన విషయం తెలిసిందే. దీంతో తెలంగాణ ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టి క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ చేపట్టింది. ఇదంతా పూర్తవగానే కొత్తరేషన్ కార్డులుపై కీలక ప్రకటన వెలువడనుంది.

2వపేజీలో...

# బెల్ట్ షాపుల జోరు

- జోరుగా సాగుతున్న బెల్ట్ దుకాణాలు
- విచ్చలవిడిగా మద్యం అక్రమ అమ్మకాలు
- చోద్యం చూస్తున్న ఎక్సైజ్‌శాఖ అధికారులు
- మామూలుగా తీసుకుంటున్న వైనం



2 లో..

**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా బెల్టుషాపుల జోరు కొనసాగుతోంది. విచ్చలవిడిగా మద్యం అమ్మకాలతో అందినకాడికి దండుకునే పనిలో బెల్టుషాపుల యజమానులు నిమగ్నమయ్యారు. మద్యం పల్లెల్లో అధికంగా అమ్ముడవుతున్నప్పటికీ ఎక్సైజ్ (అబ్కారీ) శాఖ అధికారులకు మాత్రం ఇవేమీ కనిపించడం లేదు.

## జిల్లాలోని హాస్టల్స్,రెసిడెన్షియల్ తనిఖీ చేసి రిపోర్ట్ అందించాలి

కలెక్టర్ అనురాగ్ జయంతి



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** జిల్లాలో అన్ని హాస్టల్స్,రెసిడెన్షియల్ సూల్స్ తనీఖి చేసి రిపోర్ట్ అందజేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులకు అదివారం సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండల ప్రత్యేక అధికారులు, హాస్టల్ దత్తత అధికారుల నేడు తనిఖీలు చేపట్టాలన్నారు. తనఖీ చేసిన సందర్భంలో వసతి గృహంలో ఉన్న వంట మనిషి కామాటి, సిబ్బంది అనుభవం వారు వండుతున్న సమయంలో తీసుకుంటున్న జాగ్రత్తలను పరిశీలించారు.

2 లో..




# రేషన్ కార్డుల పునరుద్ధరణకు గ్రీన్ సిగ్నల్

మొదటి పేజీ తరువాయి

గతంలో కార్డుల రద్దుకు ప్రధాన కారణం సాకుగా చూపి చనిపోయిన వారు ప్రభుత్వ ఉద్యోగం పొందినవారు, ఆధార్‌సంఖ్య రెండుసార్లు నమోదైన వారు, గ్రామాన్ని విడిచి వెళ్లిన వారు సైతం ఉన్నారు. వీటితో పాటు నిబంధనలకు మించి భూములున్న వారిని సైతం పరిగణించిన ప్రభుత్వం కార్డులను రద్దు చేసింది. కార్డులు రద్దు చేసే ముందు పలానా కారణంగా తొలగిస్తున్నామని కనీసం నోటీసులు జారీచేయలేదు. రద్దు పేరిట ఒక్క దెబ్బకు రెండు పిట్టలు అన్న సామెతగా అప్పట్లో ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ప్రస్తుతం మరలా విచారించి నోటీసులు జారీ చేయాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. అర్హులను ఎలా గుర్తిస్తారంటే రేషన్ షాపుల ద్వారా వినియోగదారులు చిరునామాను సేకరిస్తారు. రద్దు కాబడిన కార్డు దారులకు తనిఖీ అధికారిని సంప్రదించలేని, గుర్తించలేని వారికి నోటీసుల్ని జారీ చేస్తారు. పోస్టు ద్వారా అట్టి నోటీసుల్ని పంపడంతో పాటు పాన్‌నెంబర్లు, రీవెరిఫికేషన్ పై ప్రచారం గ్రామపంచాయతీ నోటీసు బోర్డులో ఉంచుతారు. ఎవరైనా రేషన్ కార్డు తిరిగి పొందడానికి అర్హులని తేలితే వెంటనే అట్టి వివరాలను నమోదు చేస్తారు. అదే సందర్భంలో రద్దు చేయబడిన కార్డుకు సంబంధించిన కారణాలను కూడా నమోదు చేస్తారు. రేషన్ కార్డు వల్ల ఉపయోగాలను పరిగణనలోకి తీసుకుంటే కేవలం చాల మంది రేషన్ కోసమే అనుకుంటారు. దీనివల్ల చాలా ఉపయోగాలు ఉంటాయని చాలా మందికి తెలియదు. పాస్‌పోర్టు కోసం దరఖాస్తు చేసుకోవడానికి ముందుగా గుర్తొచ్చేది రేషన్‌కార్డు మాత్రమే. ప్రతి పౌరుడు జీవిత బీమా, డ్రైవింగ్ లైసెన్సు, గ్యాస్ సిలిండర్, బ్యాంకు ఖాతాలు, పాన్‌కార్డు కొరకు అవసరం అవుతుంది. ఆదాయపు పన్ను రేట్లు కొత్తగా మొబైల్ కొనుగోలుకు, ఓటరు గుర్తింపు కార్డులకు, ప్రయోజనకరంగా ఉపయోగపడుతుంది. తద్వారా రేషన్ దుకాణాల నుంచి తక్కువ ధరలకు ఆహార సరఫరాలను పొందవచ్చును. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అధికారిక గుర్తింపు పొందిన దీని విలువకు ప్రాధాన్యత ఉంది. ఆగస్టు నెలాఖరు నాటికి కొత్తకార్డులు విడుదల కానున్నాయి.

# బెల్ట్ షాపుల జోరు

మొదటి పేజీ తరువాయి

మద్యం పల్లెల్లో అధికంగా అమ్ముడవుతున్నప్పటికీ ఎక్సైజ్ (అబ్కారీ) శాఖ అధికారులకు మాత్రం ఇవేమీ కనిపించడం లేదు. మామూళ్ల మత్తులో అధికారులు..లాభాల్లో బెల్టుషాపుల యజమానులు.. పల్లెల్లో మద్యం బాబుల చిందులు.. జిల్లాలో ఎక్కడ పడితే అక్కడ బెల్టుషాపుల జోరు కొనసాగుతుండడంతో మద్యం బాబులు కొన్ని ప్రదేశాల్లో మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించడం.. గొడవలు, హత్యలు జరిగిన సంఘటనలు కనిపిస్తుండడం ఆందోళన కలిగిస్తోంది. తెలంగాణ ప్రభుత్వం వైన్స్‌షాపులకు టెండర్లను ఆహ్వానించి అనుమతులిచ్చారు. ఇక్కడే అమ్మకాలు జరగాల్సినప్పటికీ కొంత మంది బెల్టుషాపులు నిర్వహిస్తూ అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యారు.

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ శాంతి భద్రతల పరిరక్షణలో ముందుకు సాగుతుండగా అబ్కారీశాఖ మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తుందన్న అనుమానాలు రేకెత్తుతున్నాయి. జిల్లావ్యాప్తంగా 313 గ్రామాలతో పాటు పట్టణాలకు అనుబంధంగా ఉన్న ప్రాంతాలలో కూడా బెల్టుషాపుల జోరు కొనసాగుతుంది. గ్రామాల్లో బెల్టుషాపుల జోరు విపరీత పోకడలకు దారి తీస్తోంది. అర్ధరాత్రి దాటినా.. ఉదయమే లేచినా గల్లీగల్లీల్లో దుకాణాల్లో మందు అందుబాటులో ఉంటోంది. పట్టణాల్లో వైన్స్‌షాపులు, బార్లలో నియంత్రణ ఉన్నా.. గ్రామాల్లో అంతే లేకుండా పోతోంది. ఏ అనుమతి ఉండి దర్జాగా నడిపిస్తున్నారో కూడా తెలియని పరిస్థితి ఉంది.. ఆ అనధికారిక అనుమతులు మండలాల్లో ఉండే స్థానిక పోలీసులతోనా? లేక ఎక్సైజ్ శాఖ పోలీసులతోనే? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అర్ధరాత్రి వరకు కూడా దుకాణాలు తెరిచి ఎమ్మార్పీ కన్నా రేటు పెంచి మద్యంపై అదనపు లాభాలు అర్జిస్తున్నారు. దీంతో మద్యం బాబుల జేబులకు చిల్లులు పడుతున్నాయి. పట్టపగలే బెల్ట్‌షాపులను నడుపుతున్నా.. ఎక్సైజ్ శాఖ అధికారులు చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**అన్ని గ్రామాల్లోనూ..:** అంతెందుకు కరీంనగర్ జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న నగునూరులో ఏ ఊర్లో లేనంతగా మద్యం షాపులున్నాయంటే ఆశ్చర్య పోనక్కర్లేదు.. ప్రతి గ్రామంలో ఇదే దందా కొనసాగుతోంది. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వస్తున్నాయనే ఆశతో ఈ దందా ఎక్కువయ్యింది. కొంత మంది మహిళలే ఈ వ్యాపారాన్ని ఎంచుకోవడం ఆందోళన కలిగిస్తోంది. కిరాణ దుకాణాల మాటున బెల్ట్‌షాపులు ఏర్పాటు చేసి రాత్రి, పగలు అనే తేడా లేకుండా మద్యం అమ్మకాలు సాగిస్తున్నారని పలువురు మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఊర్లల్లో ఎక్కపడితే అక్కడ మద్యం దొరుకుతుండడంతో యువత పెడదారి పడుతున్నారు. మద్యానికి బానిసై కుటుంబాలను పట్టించుకోకుండా వేధింపులకు గురిచేస్తున్నారు.

**టాస్క్ ఫోర్స్ ఏమైంది?:** ఇటీవలే కరీంనగర్ పట్టణంలో కొంతమంది నాటుసారా, గంజాయి అమ్ముతున్నారనే సమాచారంతో టాస్క్‌ఫోర్స్ దాడులు చేసిన విషయం తెలిసిందే.. అయితే గ్రామాల్లోనూ ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసి బెల్టుషాపులు అరికట్టడంపై దృష్టిపెట్టలేకపోతున్నారు. ఆబ్కారీ శాఖలో సర్కిల్ ఇన్స్‌పెక్టర్ స్థాయి అధికారితో పాటు ఎస్సై ఇతర సిబ్బంది ఉంటారు. అయితే వీరు ఎప్పుడు కార్యాలయానికి వస్తారో.. ఎప్పుడు వెళ్తారో తెలియని పరిస్థితి నెలకొంది. కేవలం పట్టణాలకే పరిమితం కాకుండా ఆయా మండల పోలీస్ స్టేషన్ పరిధిలో అధికారులను మార్చి దాడులు నిర్వహిస్తే ఫలితం ఉండొచ్చని అభిప్రాయపడుతున్నారు. జిల్లా వ్యాప్తంగా 5గురు ఆబ్కారీశాఖ సిఐలున్నారు. కరీంనగర్ అర్బన్, కరీంనగర్ రూరల్, జమ్మికుంట, తిమ్మాపూర్, హుజురాబాద్ పరిధిలో ఒక్కో సిఐ ఉన్నారు. అంతే కాకుండా ఆబ్కారీశాఖ నుంచి ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ సిఐ బృందం పర్యవేక్షిస్తుంది. ఏ గ్రామానికి వెళ్లినా వీధివీదినా బెల్టు దుకాణాలు దర్శనమిస్తున్నాయి. బాహాటంగా మద్యం అమ్మకాలు జరుగుతున్నా అబ్కారీ పోలీసులు వారి జోలికి వెళ్లడం లేదని విమర్శలు వస్తున్నాయి. ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా మద్యాన్ని విక్రయిస్తున్నా.. వారిపై పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై పలు అనుమానాలకు తావిస్తోంది. ప్రతి గ్రామంలో కనీసం 5 నుంచి 20కి పైగా బెల్టుషాపులు నడుస్తున్నాయి. విచ్చలవిడిగా జరుగుతున్న మద్యం అమ్మకాలపై మహిళలు ఫిర్యాదు చేసినా స్పందన ఉండడం లేదు. ఎన్నో కుటుంబాల్లో మద్యం చిచ్చు పెడుతున్నా ఆయా గ్రామ ప్రజాప్రతినిధుల అండదండలతో బెల్టు దుకాణాలు జోరుగా నడుస్తున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు.

**గ్రామాల బాట..:** పండుగలు, ఎన్నికలు ఇతర సంధర్బాల్లో ప్రభుత్వాల ఆదేశాల మేరకు మద్యం దుకాణాలను మూసివేస్తుంటారు. ఇలాంటి సమయంలో ఆయా గ్రామాల్లో నడుస్తున్న బెల్టుదుకాణాలకు మందుబాబులు క్యూ కడుతుంటారు. నగరంలోని పలు ప్రాంతాల నుంచి మద్యం కోసం ఆయా గ్రామాలకు వస్తుండడం గమనార్హం. పోలీసులతో పాటు ఆబ్కారీ శాఖ అధికారులు మామూళ్ల మత్తు వీడి బెల్టుదుకాణాలను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

**బెల్టుషాపులు నిర్వహిస్తే చర్యలు: శ్రీనివాసరావు, ఎక్సైజ్ సూపరిండెంట్**

జిల్లాలో బెల్టుషాపులు నిర్వహిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం.. బెల్టుషాపులకు అనుమతులు ఇవ్వలేదు. ఆబ్కారీ శాఖ అప్రమత్తంగా ఉంది. సిఐలతో పాటు సిబ్బంది తనిఖీలు నిర్వహిస్తున్నారు. మా దృష్టికి వస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటాం.

# రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ ఎడ్యూస్యూర్ మ్యాగజైన్‌లో జిల్లాకు పెద్దపీట

మొదటి పేజీ తరువాయి

**- డిఇఓ మాధవి**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పాఠశాల విద్యా శాఖ ప్రతిష్టాత్మకంగా ముద్రిస్తున్న ఎడ్యూస్యూర్ మ్యాగజైన్ తాజా సంచికలో పెద్దపల్లికి అగ్రభాగం లభించిందని జిల్లా విద్యాశాఖాధికారి డి.మాధవి, జిల్లా సైన్స్ అధికారి బి.రవినందన్ రావులు ఆదివారం తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణా సంస్థ శనివారం విడుదల చేసిన 11వ సంచికలో కవర్ పేజీపై ఏప్రిల్ 4వ తేదీన హైదరాబాద్‌లో జరిగిన స్కూల్ ఇన్నోవేషన్ ఛాలెంజ్ 2021 గ్రాండ్ ఫినాలేలో రాష్ట్ర స్థాయిలో విజయకేతనం ఎగురవేసి ప్రథమ బహుమతి కైవసం చేసుకున్న జిల్లాకు చెందిన తెలంగాణ రాష్ట్ర ఆదర్శ పాఠశాల ధర్మారం విద్యార్థులు జి.శివాణి, బి.తమన్నాలను అభినందిస్తున్న ఐటి శాఖ మంత్రి కెటిఆర్, విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిల ఫొటో ప్రచురితమైంది. అలాగే ఐదవ బహుమతి గెలుచుకున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మూలసాల విద్యార్థులు అరవింద్ రెడ్డి, కె.లిఖిత్, కె.శివ కుమార్, అనూష్ రెడ్డి, గైడ్ టీచర్లు సి.శివ క్రిష్ణ, ఎమమతల వివరాలు లోపలి పేజీల్లో ప్రముఖంగా ప్రచురితమయ్యాయి. ఇన్‌సైర్ప్ అవార్డుల జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన 37 మంది విద్యార్థులకు ఏప్రిల్ చివరి వారంలో హైదరాబాద్ ఐఐటి వేదికగా నిర్వహించిన ప్రత్యేక శిక్షణా శిబిరంలో కూడా మన జిల్లాకు చెందిన నలుగురు విద్యార్థులు పాల్గొనడం విశేషంగా పేర్కొనవచ్చున్నారు. ప్రస్తుత సంచికలో జిల్లా విద్యార్థులకు సింహభాగం లభించడం పట్ల డిసిఇబి కార్యదర్శి వి.హనుమంతు, ఎసిజిఇ ఎం.రాంరెడ్డి, ఎం.నరేష్, సమగ్ర శిక్ష జిల్లా సమన్వయకర్తలు ఐ.విజయ్ కుమార్, అనురాధ, శ్రీనివాస్, ప్రవీణ్ కుమార్‌లు వేర్వేరు ప్రకటనలో విద్యార్థులను వారిని ప్రోత్సహించిన గైడ్ టీచర్లను అభినందించారు.



# జిల్లాలోని హాస్టల్స్,రెసిడెన్షియల్ తనీఖి చేసి రిపోర్ట్ అందించాలి

మొదటి పేజీ తరువాయి



**జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

వంటకు మిషన్‌కు భగీరథ నీటిని వాడి విదంగా చూడాలని బావి నీరు వాడకుండా చూడాలన్ని అన్నారు.పిల్లలతో మాట్లాడి సమస్యలు తెలుసుకోవాలని, స్టోర్ రూంలను విధంగా పరిశీలించాలని, నాణ్యమైన వస్తువులను,తాజ కూరగాయలను వాడే విధంగా చూడాలని తెలిపారు. టాయిలెట్‌లు ప్రతి రోజు శుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అత్యవసరంగా చేపట్టాల్సిన మౌళిక సదుపాయాలు ఉన్న రిపోర్ట్ ప్రస్తావించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

**బీసీ గురుకులంలో ఫుడ్ పాయిజన్ కాలేదు**

**జిల్లా వైద్యాధికారి సుమన్ మోహన్**

మున్సిపల్ పరిధిలోని పెద్దురు శివారులో మహాత్మ జ్యోతి రావుపులే వెనకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాల కథనాలపై జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తక్షణమే స్పందించారు. వెంటనే జిల్లా వైద్యధికారి సుమన్ మోహన్ నేతృత్యంలో వైద్యుల బృందాన్ని వెనుకబడిన తరగతుల సంక్షేమ హాస్టల్‌లకు పంపించారు.గురుకులంలో ఫుడ్ పాయిజన్ జరగలేదు అని డిఎంహెచ్‌వో తెలిపారు.సాధారణ వైరల్ ఫీవర్‌లు.జలుబు,దగ్గు తో కొంత మంది బాధపడుతున్నారని వైద్యదికారులు తెలిపారు.

# రోడ్డుపై అడ్డంగా పడ్డ బొంతు పొదలు

## ప్రయాణీకులకు తీవ్ర అస్థవస్థలు

## పట్టించుకునే నాధుడే కరువు..!

**మహాముత్తారం, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి మహాముత్తారం మండలంలోని మహబూబ్‌పల్లి-పోలారం గ్రామాల మధ్య గల ప్రధాన రోడ్డుపై బొంతుపొదలు రోడ్డుకు అడ్డంగా పడి ప్రయాణీకులకు తీవ్ర ఇబ్బందులు ఎదురౌతున్నాయి. రోడ్డుపై ద్విచక్ర వాహనాలు ఇతరత్రా వాహనాలు అనుకోకుండా ఆదమరచి వస్తే ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయి. అలాగే వజినేపల్లి-మహాముత్తారం మధ్యన గల అలుగువాగు తెగిపోవడంతో ఈప్రాంతం నుండే ప్రజలు రాకపోకలను కొనసాగిస్తున్నారు. మహబూబ్‌పల్లి, పోలారం, ఉట్లపల్లి గ్రామాలకు కట్టపై నుండి వెళ్లాలంటే ఇది ఒక్కటే దారి. కాగా ఇదే దారిలో బొంతు పొదలు పడడంతో ప్రయాణీకులు తీవ్ర ఇక్కట్లను ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు జర స్పందించి రోడ్డు మార్గాన్ని యధావిధిగా ఉండి రవాణా సేవలు కొనసాగేల చర్యలు చేపట్టాలని ఇరు గ్రామాల ప్రజలు, రవాణాదారులు వేడుకుంటున్నారు.

# ఆటో కార్మికులకు అండగా ఉంటాం

**రాష్ట్ర ప్రభుత్వ ఛీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్**

**ప్రభాతవార్త, ప్రతినిధి, హన్మకొండ:**

ఆటో కార్మికులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వ ఛీఫ్ విప్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. అక్షర విజేత వరంగల్ పశ్చిమ, శ్రీ చక్ర పొదుపు మరియు పరపతి పరస్పర సహాయక సహకార సంఘం ఆధ్వర్యంలో ఆదివారం హన్మకొండలోని తిరుమల తిరుపతి దేవస్థాన కళ్యాణ మండపంలో జరిగిన ఆటో కార్మికుల సమావేశానికి ముఖ్య అతిధిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ ఆగస్టు ఒకటో తేదిన ఆటో డ్రైవర్ దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటుచేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో కార్మికుల నేతలతో పాటు డిసిసిబి ఛైర్మన్ మార్నేని రవీందర్ రావు, నేతలు జనార్ధన్, జగన్మోహన్ రావు, పురుషోత్తం, పుల్లా శ్రీనివాస్, కార్పోరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాది రాంగోపాల్ నూతన గృహప్రవేశానికి

**హాజరైన ఎమ్మెల్యే ముత్తిరెడ్డి, జిల్లా కలెక్టర్**

**జనగామ, జూలై 31, ప్రభాతవార్త:**

జనగామ ప్రభుత్వ న్యాయవాది రాంగోపాల్ ఇటీవల నిర్మించిన నూతన గృహ ప్రవేశానికి జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య హాజరై వారికి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వారితోఆపటు జనగామ హాస్పటల్ సూపరింటెండెంట్ డాక్టర్‌పి. సుగుణాకర్‌రాజు, తహసీల్దార్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# బస్సు సెంటర్లు లేక ప్రయాణికుల ఇబ్బందులు

**- తాటాకుల బస్టాండ్ ప్రయాణికులకు శరణ్యం**

ప్రభాతవార్త,కాల్వశ్రీరాంపూర్ :

మండల కేంద్రంలో ప్రయాణికులకు నిలువ నీడకు తాటకుల నీడే బస్టాండ్ అయింది నూతనంగా నిర్మించిన బస్టాండ్‌ను ఎవరు పట్టించుకోక శిథిలావస్థకు చేరఇంది. ఇది పశువుల దొడ్డిగా దర్శనమిస్తుంది ఎమ్మెల్యేలుగా ఎక్కువ కాలం పనిచేసిన వాళ్ల మండల వాసులు అయినప్పటికీ బస్టాండ్ లేక ప్రయాణం కొనసాగించడం కష్టంగా మారిందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలో ప్రయాణికుల సౌకర్యార్థం గతంలో బస్ షెల్టర్ నిర్మించగా ఆ బస్ షెల్టర్ పై కప్పు రేకులు శిథిలావస్థకు చేరటంతో గత్యంతరం లేక ఏ పాలకులు అధికారులు పట్టించుకోకపోవడంతో ఆటో డ్రైవర్లు సొంత ఖర్చుతో తాటాకులతో వేసవికాలం నీడ చేశారు. వర్షాకాలం రావడంతో తరచూ కురుస్తున్న వర్షాలకు



ఉరవడంతో ప్రయాణికులు వర్షాలకు తడుస్తూ ప్రయాణం చేయవలసి వస్తుంది. మండల కేంద్రానికి చుట్టుపక్కల గ్రామాల్లోని విద్యార్థులు ఇంటర్ డిగ్రీ పై తరగతుల దృశ్య మండల కేంద్రానికి వస్తుంటారు. రైతులు పంట పొలాలకు వాడే క్రిమిసంహారక యూరియా నిత్యవసర సరుకులకు తరచు వస్తూ ఉంటారు. గతంలో ఈ బస్టాండు నిర్మించవద్దని గ్రామస్థులు వద్దని చెప్పినా గత పాలకులు బస్టాండ్ నిర్మించి డబ్బులు వృధా చేశారని పలువురు విమర్శిస్తున్నారు. ఎమ్మెల్యేగా ఎక్కువ కాలం పనిచేసిన వాళ్ల మండల వాసులే గంగారం గ్రామానికి చెందిన జిన్న మల్లారెడ్డి రెండు సార్లు ఎమ్మెల్యేగా పనిచేశారు. కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన కాల్వ రామచంద్రారెడ్డి ఒక్కసారి కునారం గ్రామానికి చెందిన గిట్ల ముకుంద రెడ్డి నాలుగు సార్లు పెద్దపల్లి ఎమ్మెల్యేగా పనిచేశారు. అయినప్పటికీ ఏం చేశారని చుట్టుపక్కల గ్రామాల




ప్రజలు విమర్శిస్తున్నారు. ఏండ్లు గడుస్తున్నా ఎవరు బస్టాండ్ నిర్మాణం గురించి పట్టించుకోక గత ఏండ్ల నుండి ఈ దుస్థితి అనుభవిస్తున్నామని వాపోతున్నారు. ఇప్పటికైనా స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు చర్యతీసుకొని నూతన బస్టాండ్ నిర్మించి లేదా ఉన్న బస్టాండ్ అభివృద్ధి చేసి వాడకంలోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

## మంథనిలో రైల్వే జంక్షన్ కోసం సంతకాల సేకరణ

మంథని - ప్రభాతవార్త



రామగుండం నుండి మణుగూరు వరకు రైల్వేలైను వయా మంథని నుండి రైల్వేలైన్‌ను ఏర్పాటు చేయాలని కోరుతూ ఆదివారం మంథనిలో విద్యార్థి యువత ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థి యువత అద్యక్షుడు కొండేల మారుతి మాట్లాడుతూ రామగుండం నుండి మంథని మీదుగా భూపాలపల్లి, ములుగు నుండి మణుగూరుకు రైల్వేలైన్ కోసం గత 40సంవత్సరాలుగా ప్రతిపాదనలు జరుగుతున్నాయని కాని పనులు ప్రారంభం కావటం లేదని ఆయన గాంధీచౌక్‌నుండి ప్రారంభించిన సంతకాల సేకరణ కార్యక్రమాన్ని లక్ష సంతకాల సేకరణ చేసేవరకు కొనసాగిస్తామని ఆయన తెలిపారు. ఈ సంతకాల సేకరణ కార్యక్రమంలో వర్తకక వాణిజ్య సంఘాల ప్రతినిధులు తొలిసంతకాలు చేశారని ఆయన తెలిపారు.

## ప్రశాంతంగా ఎంసెట్ అగ్రికల్చర్, పార్మా పరీక్షలు

రామగిరి-ప్రభాతవార్త



మంథని జేఎన్‌టీయు యూనివర్శిటీ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రశాంతంగా ఎంసెట్, పార్మా పరీక్షలు ఆదివారం ముగిసాయి. వివరాల్లోకి వెళ్ళితే రామగిరి మండలం లోని సెంటీనరీ కాలనీలో గల మంథని జేఎన్‌టీయు యూనివర్శిటీ ఇంజనీరింగ్ కళాశాలలో తెలంగాణ ఉన్నత విద్యామండలి ఎంసెట్ అగ్రికల్చర్, పార్మా కన్వీనర్ ఆధ్వర్యంలో నిర్వహించిన రెండు రోజులు ఎంసెట్ పరీక్షలకు రెండోవ రోజు ఆదివారం ఉదయం 120 మంది విద్యార్థులకు గాను 111 మంది విద్యార్థులు హాజయ్యారని, అదే విధంగా మధ్యాహ్నం 120 మంది విద్యార్థులకు గాను 110 మంది విద్యార్థులు హాజరైయి పరీక్ష రాశారని కళాశాల వైస్ ప్రిన్స్‌పాల్ శ్రీధర్ రెడ్డి తెలిపారు. అదే విధంగా సోమవారం నిర్వహించే ఇసెట్ పరీక్ష రెండు సెషన్స్‌లో జరుగుతాయని తెలిపారు.

## ఆంజనేయస్వామి ఆశీస్సులతో అందరు సంతోషంగా ఉండాలి

**- జడ్పీ చైర్మన్ పుట్ట మధు**

మంథని - ప్రభాతవార్త



శ్రీ ఆంజ నేయస్వామి ఆశీస్సులతో మంథని నియోజక వర్గంలోని ప్రజలు అందరు సుఖ సంతో షాలతో ఉండాలని జడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. ఆదివారం మండలంలోని ఎక్లాస్‌పూర్ గ్రామంలో మాజీ ఎంపిటిసి శీలం జనార్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్మించిన శ్రీహనుమాన్ దేవాలయం వి గ్రహప్రతిష్ట కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలునిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎక్లాస్‌పూర్ గ్రామంలోని ప్రజలకు ఆపద సమయంలో అండగా ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ గ్రామానికి సేవచేస్తున్న మాజీ ఎంపిటిసి వ్యాపారవేత్త శీలం జనార్ధన్‌రెడ్డి సేవలను ఆయన కొని యాడారు. గ్రామ రక్షణ కోసం శ్రీహనుమాన్ దేవాలయాన్ని నిర్మించటం అభినందనీ యమన్నారు. ఈ సందర్భంగా దేవాలయం ప్రతిష్టాపన కర్త శీలం స్వరూప జనార్దన్‌రెడ్డిలను ఆయన సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొండ శంకర్, జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, ఎక్లాస్‌పూర్ సర్పంచ్ చెన్నవేన సదానందం, స్థానిక ఎంపిటిసి పెండ్రి చైతన్య ప్రభాకర్‌రెడ్డి, సింగిల్‌విండో వైస్ చైర్మన్ బెల్లంకొండ ప్రకాశ్‌రెడ్డితో పాటు మంథని, ఎక్లాస్‌పూర్ రెడ్డి సంఘం నాయకులు పాల్గొన్నారు.

## గుంజపడుగును కాశీపట్నం మండలంగా ప్రకటించాలి

మంథని రూరల్ - ప్రభాతవార్త



గుంజపడుగు గ్రామాన్ని కాశీపట్నం మండలంగా ప్రకటించాలని కోరుతూ గుంజపడుగు గ్రామంలో జెఏసి ఆధ్వర్యంలో చేపట్టిన రిలేనిరాహారదీక్ష ఆదివారం రెండోరోజు నిర్వహించారు. మంథని మండలంలో ఉన్న గుంజపడుగును వేరుచేస్తూ కాశీపట్నం మండలంగా గుర్తించి ప్రభుత్వం వెంటనే ప్రకటన చేయాలని వారు కోరారు. రెండవ రోజు దీక్షలో పాల్గొన్న తెలంగాణ జాగృతి జిల్లా అధికార ప్రతినిధి మాట్లాడుతూ అందె సదానందం మాట్లాడుతూ గుంజపడుగు మండలం చేయటానికి అన్ని సౌకర్యాలు ఉన్నాయని గుంజపడుగు గ్రామ చుట్టుపక్కల గ్రామాల ప్రజల చిరకాల కొరిక అయిన గుంజపడుగు మండలకేంద్రంగా ప్రభుత్వం గుర్తించాలని ఆయన కోరారు. ఆగస్టు 15లోపు కొత్త మండలాలు ఏర్పాటు చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి గుంజపడుగు మండలాన్ని ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. రెండవరోజు దీక్షలో సింగిల్‌విండో డైరక్టర్ దేవళ్ల విజయ్‌కుమార్, వార్డు సభ్యుల ఫోరం ప్రధానకార్యదర్శి కాయితి శ్యామ్, బిజెపి మండల ఉపాధ్యక్షుడు బూడిద రాజు, గుర్రాల తిరుపతి, పోగుల బాపు,జన్నె రవి పాల్గొనగా వీరిగి సర ంచ్ కుంట రాజు, మాజీవైస్ ఎంపిపి ఊదరి శంకర్, మాజీ సర ్పంచ్ ఊదరి ఓదెలు, పిఎస్ చారితో పాటు పలువురు సంఘీభావం తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమని కనుకల గ్రామానికి చెందిన టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కసిరెడ్డి అనిల్‌రెడ్డి అన్నారు. ఆదివారం సుల్తానాబాద్ మండలం కనుకుల గ్రామానికి చెందిన ఆరేపల్లి చిరంజీవికి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ. 49వేల చెక్కు, ఐలయ్యకి 39వేల చెక్కులు మంజూరయ్యాయి. ఈచెక్కులను టీఆర్ఎస్ నాయకులు కసిరెడ్డి అనిల్ ఆధ్వర్యంలో టీఆర్ఎస్ నాయకుడు రామచందర్‌రెడ్డి, శ్రీనివాస్‌తో కలిసి లబ్ధిదారుడికి అందజేశారు. ఈ సందర్భంగా అనిల్‌రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలను ఆర్థికంగా ఆదుకునేందుకు టీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో సంక్షమ పథకాలను అమలు చేస్తున్నదన్నారు.

## పలు కుటుంబాలను పరామార్శించిన శ్రీనుబాబు

మంథని - ప్రభాతవార్త

మంథని పట్టణంలో వివిధ అనారోగ్య కారణాలతో మృతిచెందిన



వ్యక్తుల కుటుంబాలను శనివారం రాత్రి శ్రీపాదట్రస్టు చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు పరామార్శించారు. స్థానిక గౌడ్స్‌వీధికి చెందిన శ్రీపాద యూత్ వ్యవస్థాపక అద్యక్షుడు మాచిడి రాముగౌడ్ తండ్రి మాచిడి లచ్చయ్యగౌడ్ మృతిచెందగా ఆయన కుటుంబ సభ్యులను పరామార్శించారు. అదేవిధంగా తాటి రాజయ్యగౌడ్ ఆనారోగ్యంతో మృతిచెందగా ఆయన కుటుంబ సభ్యులను పరామార్శించారు. వీరితో పాటు మాచిడి సత్యవతి కుమారుడు శ్రీకాంత్ మృతిచెందగా ఆయన కుటుంబ సభ్యులను పరామార్శించారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ అద్యక్షుడు సెగ్గెం రాజేశ్, నాయకులు జంజర్ల శేఖర్, ఆరెల్లి కిరణ్‌గౌడ్, రాంరాజశేకర్, నాగుల రాజయ్య, కిషన్, తొకల మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ వసతి గృహంలో సకల సౌకర్యాలు

చందుర్తి, ప్రభాతవార్త :

ప్రభుత్వ సంక్షేమ వసతి గృహంలో విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పిసు ్తన్నట్లు చందుర్తి ఎస్సీ సాంఘీక సంక్షేమ వసతి గృహాధికారి రవీంద్రస్వామి అన్నారు. ఆదివారం రోజున హాస్టల్లో విద్యార్థులకు చికెన్ బిర్యానీ అందించారు. విద్యార్థులు సంక్షేమ వసతి గృహంలోని సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతిరోజు ఉదయం అల్పాహారం, పాలు, రాత్రి పండ్లు ఇవ ్వడం జరుగుతుందన్నారు.


తెలంగాణ ప్రభుత్వం

నీటి పారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి శాఖ

**O/o ది కార్యనిర్వాహక ఇంజనీయర్, ఇరిగేషన్ డివిజన్ నెం.5 పెద్దపల్లి.**

**టెండర్ నోటిస్**

టెండర్ నోటిస్ నెం. 02/2022-23, Dt.01-08-2022.

పెద్దపల్లి జిల్లాలోని కార్యనిర్వాహక ఇంజనీయర్, ఇరిగేషన్ డివిజన్ నెం.5 పెద్దపల్లి పరిధిలోని మొత్తం 03 ఫ్లడ్ డామేజ్ రిపైర్స్ (FDR) పనులకి సంబంధించిన టెండర్ షెడ్యూల్‌లు మరియు ఇతర వివరాలను 01-08-2022 నుండి 04-08-2022 వరకు O/o కార్యనిర్వాహక ఇంజనీయర్, ఇరిగేషన్ డివిజన్ నెం.5 పెద్దపల్లి నుండి పొందవచ్చు మరియు జారీ చేసిన తేదీ నుండి పాల్గొనవచ్చు టెండర్ తెరుచు తేదీ 05.08.2022.

సంప్రదించు ఫోన్ నెం.9100077600, Mail ID : eediv5.irrpdpl@gmail.com

మిగత వివరాలకు e- Procurement Marketplace:

www.tender.telangana.gov.in. చూడగలరు.

Sd/-Executive Engineer, Irrigation Division No.5 of IC Peddapally .

## జగిత్యాల బిసి బాలుర వసతి గృహంను తనిఖీ చేసిన బిసి అధికారి

మల్లాపూర్ - ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బిసి సంక్షేమ శాఖ పరిధిలోని కళాశాల బాలుర వసతి గృహంను ఆదివారం మధ్యాహ్నం జిల్లా బిసి అభివృద్ధి అధికారి సాయిబాబా ఆకస్మిక తనిఖీ చేసి వసతి గృహ విద్యార్థులతో మధ్యాహ్న భోజనం చేశారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ డిగ్రీ, ఇంటర్మీడియట్ విద్యార్థులకు పరీక్షలు జరుగుతునన తరుణంలో విద్యార్థులు అందరూ కష్టపడి చదివి మంచి మార్కులు తీసుకరావాలని సూచించారు. అలాగే వర్షాకాలంలో వచ్చే వివిధ రకాల సీజనల్ వ్యాధుల గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. వసతి గృహంలో సానిటేషన్‌ను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు.

## విఆర్ఎల సమ్మెకు డివిజన్ గిర్దావరిల మద్దతు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



ప్రభుత్వం విఆర్ఎల సమస్యలు పరిష్కారించాలని గిర్దావరిలు డిమాండ్ చేశారు. ఆదివారం డివిజన్ కేంద్రంలోని ఆర్డీఓ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. డివిజన్ పరిధిలోని మల్లాపూర్, ఇబ్రహీంపట్నం, మెట్‌పల్లికి చెందిన విఆర్ఎలు నిరవధిక దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు డివిజన్‌లోని అన్ని మండలాల గిర్దివర్‌లు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా గిర్దావర్‌లు మాట్లాడుతూ విఆర్ఎలకు పే స్కేలు వర్తింపజేయాలని, అర్హత గల వారికి ప్రభుత్వంతో పాటు , 55సం.లు నిండిన వారి కుటుంబాలలో వారసత్వ ఉద్యోగాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిర్దావర్‌లు భూరం సురేష్, నేరేళ భూమేష్, రమేష్, విశ్వనాథ్‌రెడ్డి, కె.గంగాధర్, ఎన్.ప్రవీన్, ఎ.రాజేష్, మెట్‌పల్లి, మల్లాపూర్ ,ఇబ్రహీంపట్నం గిర్దావర్‌లు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



మున్సిపల్ శాఖ మంత్రి కెటిఆర్ ఆదేశాల ప్రకారం ప్రతి ఆదివారం 10గం. 10ని. కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ వైస్‌చైర్మెన్ బోయినపల్లి చంద్రశేఖర్‌రావు పట్టణంలోని 10వ వార్డులో కూలర్స్‌లో, కుండీలలో నిల్వ ఉన్న నీటిని తొలగించారు. అనంతరం దోమల నివారణకు మాలతిన్ స్ప్రే చేయించి బ్లీచింగ్ పౌడర్, మురికి కాలువలపై వేయించినారు. మన ఇంటిలో, పరిసరాల్లో ప్రతి ఆదివారం కుండీలలో, కూలర్స్‌లలో, టైర్లలో తదితర వస్తువులలో నిల్వ ఉన్న నీటిని తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ వెంకటలక్ష్మి, మహేశ్వర్‌రెడ్డి, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ విష్ణు, ధర్మేంధర్, నిజాం, వార్డు ఆఫీసర్లు శేఖర్, తదితరులుపాల్గొన్నారు.

## ముదిరాజ్ సంఘం అధ్యక్షునిగా బొమ్మరవేణి భూమయ్య

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని రాగంపేట గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షునిగా బొమ్మరవేణి భూమయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈమేరకు ఆదివారం ముదిరాజ్ సంఘం నాయకులు సమావేశమై గ్రామశాఖ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యాక్షులుగా సింగసాని మల్లేశం, కార్యదర్శిగా గజ్జెల శంకర్, సంయుక్త కార్యదర్శిగా ఐతరవేణి మల్లేశం, కోశాధికారిగా సింగసాని నరేష్,ప్రచార కార్యదర్శిగా మామిడి కనుకయ్య, గౌరవ అధ్యక్షులుగా కుందెళ్ల బాలకిషన్, మామిడి రాజేశం, డైరెక్టర్లుగాయామ శ్రీనివాస్, బసరవేణి శ్రీనివాస్, సిరవేణి శ్రీనివాస్, బోనగిరి శ్రీనివాస్, నీలి లక్ష్మణ్, కుక్కల భూమయ్య, మామిడి లచ్చయ్యలు ఎన్నికయ్యారు.

## హర్‌ఘర్ తిరంగా అభియాన్‌పై ఇంటింటా ప్రచారం

చొప్పదండి ప్రభాతవార్త:



నెహ్రు యువకేంద్రం, నవతరం యూత్ వేల్ఫేర్‌అసోసియేషన్ ఆధ్వర్యంలోహర్‌ఘర్ తిరంగా అభియాన్‌పై ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. స్వాతంత్ర్యం వచ్చి 75 వసంతాలు పూర్తికాబోతున్న సందర్భంగా ఆజాది కా అమృత్ మహోత్సవంలో భాగంగా ఆగస్టు 13 నుండి 15 వరకు నిర్వహించే హర్‌ఘర్ తిరంగా అభియాన్‌పై ప్రచారం చేసి ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నవతరం యూత్ వేల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అనుమండ్ల కోటేష్, తాడూరి శివకృష్ణ, గంగు సంపత్, ఎముండ్ల రాకేష్, కొత్త అకిల్, ఎముండ్ల జగన్, బొడిగె శ్రీకాంత్, బొడిగె ఉపేందర్, కొమ్మనవేణి హరీష్, గోవులకొండ శివసాయి, కార్తిక్, తదితరులు పాల్గొన్నారు.

## విజయమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం

### - రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఆరోగ్య రామగుండం నిర్మాణంలో భాగంగా విజయమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతిమ ఆసుపత్రి, ప్రతిమ ఫౌండేషన్ కరీంనగర్ వారి సహకారంతో ఆగస్టు 2న స్థానిక జవహర్ లాల్ నెహ్రు స్టేడియంలో ప్రతిమ సంచార ఆరోగ్య రథంచే ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తెలిపారు. మెగా వైద్య శిబిరానికి సంబంధించిన కరపత్రాలను ఆదివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కంచారు. నియోజక వర్గ ప్రజలు ఈ మెడికల్ క్యాంప్ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పెంట రాజేష్, నాయకులు జెవి రాజు, వీరాలాల్, ప్రతిమ ఫౌండేషన్ రామగుండం కో ఆర్డినేటర్, హెల్త్ ఆర్గనైజర్ దాసరి స్వప్న మహేష్, ప్రతిమ ఆసుపత్రి, ఫౌండేషన్ నిర్వహకులు తదితరులున్నారు.

## నిరుపేద యువతీ వివాహానికి ఆర్థిక సహాయం, బియ్యం అందజేత

గోదావరిఖని, ప్రభాతవార్త.



లక్ష్మీపురం గ్రామానికి చెందిన నిరుపేద యువతీ సుకన్య వివాహానికి రామగుండం యాదవ సంఘం నాయకులు 30వేల రూపాయల ఆర్థిక సహాయం, 25 కిలోల బియ్యం అందజేశారు. గోదావరిఖనిలోని యాదవ సంఘం భవనంలో ఆదివారం కార్యక్రమాన్ని నిర్వహించగా ముఖ్య అతిథిగా యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు, ఓదెల మల్లన్న దేవస్థానం చైర్మన్ మేకల మల్లేశం యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా యాదవులు సేకరించి 30వేల రూపాయలను అందజేశారు. అదేవిధంగా గాలి సతీష్ యాదవ్ 25 కిలోల బియ్యాన్ని ముఖ్య అతిథి మేకల మల్లేశం యాదవ్ చేతుల మీదుగా సుకన్య వివాహానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో రామగుండం యాదవ సంఘం అధ్యక్షులు పాతపల్లి రవి కుమార్ యాదవ్, ప్రధాన కార్యదర్శి మెండే లింగయ్య యాదవ్, నియోజక వర్గ ఇన్‌ఛార్జి కాల్వ లింగస్వామి, నాయకులు వడ్లూరి రవి, ఓదెలు యాదవ్, ఎంకె, బోయిన మల్లేష్, శీలారపు కుమార్, మేకల పోశం, మహేష్, ప్రతాప్ తదితరులున్నారు.

## ఆర్‌ఎఫ్‌సిఎల్ బాధితులకు సొమ్ము వాపస్ చెల్లించకుంటే కఠిన చర్యలు

### - ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు - అవసరమైతే పోలీసులకు ఫిర్యాదులు

### - తెరాసా జిల్లా అధ్యక్షుడు, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం ఫర్టిలైజర్స్ కార్పొరేషన్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్‌ఎఫ్‌సిఎల్)లో శాశ్వత ప్రాతి పదికన ఉద్యోగాలు ఇప్పిస్తామని నిరుద్యోగుల నుంచి డబ్బులు వసూలు చేసిన వారు వెంటనే బాధితులకు సొమ్ము తిరిగి చెల్లించాలని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఒక ప్రకటనలో సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. ఆర్‌ఎఫ్‌సిఎల్‌లో ఉద్యోగాల పేరిట కొందరు పైరవీ కారులు, దళారులు పలువురు నిరుద్యోగుల నుంచి డబ్బులు వసూలు చేసినట్లు తనదృష్టికి వచ్చిన నేపథ్యంలో బాధితులకు అణా పైసలతో సహా తిరిగి చెల్లించాలని, గతంలోనే ఆదేశించడం జరిగిందని, ఇప్పటి వరకు ఎవరైనా తిరిగి చెల్లించని ఎడల వెంటనే బాధితులకు చెల్లించాలని ఆదేశించారు. ఒకవేళ టిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన వారు ఉద్యోగుల నుంచి ఆర్‌ఎఫ్‌సిఎల్‌లో ఉద్యోగ నియామకాల పేరిట డబ్బుల వసూలుకు పాల్పడినట్లు నిర్ధారణ అయితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, టిఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేస్తామని, వారిపై చట్టపరమైన చర్యలకు పోలీసు శాఖ సిఫారసు చేస్తామని హెచ్చరించారు.

## మైనింగ్ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని డైరెక్టర్‌కు వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణిలో మైనింగ్ విభాగంలో పని చేస్తున్న సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని సంస్థ డైరెక్టర్ పా ఎన్.బలరాంకు మైనింగ్ సిబ్బంది ఆదివారం గోదావరిఖనిలోని ఆర్జీ 1 జిఎం కార్యాలయం ఆవరణలో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఆయన ఓ ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొనేందుకు ఇక్కడకు రాగా మైనింగ్ సిబ్బంది డైరెక్టర్ పాను కలిశారు. మైనింగ్ సిబ్బందిని అండర్ గ్రౌండ్ పనులకు అన్‌ఫిట్ చేసి ఉపరితలంలో మజ్దూర్ ఇవ్వడం రద్దు చేయాలని, అదే హోదాలో సర్ఫేస్‌లో కొనసాగించాలని ఈ సందర్భంగా ఆయనకు వినతి పత్రం అందజేసి విజ్ఞప్తి చేశారు. సమస్యను త్వరలో పరిష్కరించేందుకు కృషి చేస్తానని డైరెక్టర్ ఈ సందర్భంగా వారికి హామీ ఇచ్చారు. వినతి అందించిన వారిలో మైనింగ్ సిబ్బంది మాదాసి రామ్మూర్తి, నాగెల్లి సాంబయ్య, చల్లా రవీందర్ రెడ్డి, ఆడేపు శ్రీహరి, బావయ్య, డి.శ్రీనివాస్, పి.సాయి కుమార్, అనిల్, సురేందర్, రామక్రిష్ణ, వినయ్, టి.రమేష్ ఉన్నారు.

## కొనసాగుతున్న పారాయణం

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:



జగిత్యాల పట్టణంలోని శ్రావణ మాసం సందర్భంగా నవ దుర్గా సేవా సమితి ఆధ్వర్యంలో ఏకోనవిశంతి తమ (19)వ లలితా సహస్ర నామ సాముూ హిక పారాయణం 2వ రోజు ఏకవనం కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఆదివారం శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో ప్రత్యేక వేధికపై అమ్మవారిని అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్ర మంలలో మహిళలు, భక్తులు హాజరై ఏకవనం 12 బ్యాచులతో 24 గంటల పాటు సామూహిక పారాయణం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో తిగుళ్ల విష్ణు శర్మ, సాంబయ్య, శర్మ, శ్రీ గీత సత్సాంగ్ సభ్యులు, నవ దుర్గ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను ఆగస్టు 1 నుంచి లోక్ అధాలత్‌లో పరిష్కరించుకోవాలి

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:



డ్రంక్ అండ్ డ్రైవ్ కఏఉసులను ఆగస్టు 1వ తేదీ నుంచి పది రోజుల పాటు నిర్వ హించే లోక్ అధాలత్‌లో పరిష్క రించు కోవాలని ట్రాఫిక్ ఎస్ఐ ఎల్ రామ్ ఆది వారం ఒక ప్రకట నలో పేర్కొన్నారు. జగిత్యాల జిల్లాలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడిన వారు జగిత్యాల కోర్టు లో నిర్వ హించే లోక్ అధాలత్‌లో కేసులను పరిష్క రించుకోవాలని సూచించారు. లోక్ అధాలత్ ముగిసిన తరువాత కూడా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు ఎవరివైనా ఫెండింగ్ కేసులు ఉంటే వారిపై చట్ట రిత్య చర్యలు తీసు కుంటామని ఎ స్ఐ ఎల్. రామ్ హెచ్చరించారు.

## మొక్కలు అందజేత

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని ఆర్యవైశ్య అఫీషియల్స్, ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక వాసవీ కళ్యాణ భవనంలో ఉచితంగా పెరటి మొక్కలను ఆదివారం అంజదేశారు. ఈ మొక్కల్లో మందార, గులాభి, పారిజాతం, చక్రం మల్లె, బదాం, జామ, సీతాఫల్, ఉసిరి, నిమ్మ, దానిమ్మ, కబందం, రావి, అశోక, మర్రి వంటి వృక్ష జాతులకు సంబంధించిన 5వేల మొక్కలు ఉచితంగా అందజేశారు. ప్రతి సంవత్స రం వర్షాకాలంలో గత పది సంవత్స రాలుగా ఉచితంగా మొక్కలు అపోపా ఆధ్వర్యంలో నిర్వహించడం అభినందనీయమని, ఈ కార్యక్రమం పర్యావరణ పరిరక్షణకు ఎంతో ఉపయోగకరమని ఆర్యవైశ ్య సంఘు అధ్యక్షుడు కొత్త సుధీర్ అన్నారు. అనంతరం అపోపా నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు దొంతుల సుందరవరదరాజన్, కార్యదర్శి పూర్ణచందర్, మోటూరి ప్రవీన్, మంచాల జగన్, ప్రసాద్, పవన్‌కుమార్, కిషన్, మహేష్, రాము, శ్రీనివాస్, సత్యనారాయణ, ఆంజనేయులు, రవీందర్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

కథలాపూర్, ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన చిందం రత్నాకర్ నిన్న గుండెపోటు రావడంతో మర ణించారు. కాగా వారి కుటుం బాన్ని రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ చైర్మెన్ లోక బాపురెడ్డి పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తంచేశారు. ఆయన వెంట జడ్పీటీసీ నాగం భూమయ్య, మార్కెట్ కమిటీ చైర్మెన్ వర్దినేని నాగేశ్వర్‌రావు, ఫ్యాక్స్ వైస్ చైర్మెన్ మిట్టపల్లి గంగారెడ్డి, మాజీ ఎంపీటీసీ మామిడిపెల్లి రవి, మండల రైతు సమితి సభ్యులు బద్దం మమేందర్, పట్టణాధ్యక్షుడు జీవన్‌రెడ్డి, తెరాస మండలాధ్యక్షుడు కల్లెడ శంకర్, పిడుగు జగదీశ్వర్‌రెడ్డి, ఎల్లాల సాయిరెడ్డి, కిరణ్, శేఖర్ పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మధుమేహ వ్యాధి నిర్ధారణ పరీక్షలు

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:



జగిత్యాల మండలం చల్ గల్ గ్రామంలో ఆదివారం జగిత్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రజలకు ఉచితంగా మధుమేహ పరీక్ష, రక్త నిర్ధారణ పరీక్షలు నిర్వ హించారు. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ అధ్యక్షులు డా. సురేష్ కుమార్ మాట్లాడుతూ మధుమేహం అనే వ్యాది ప్రపంచంలో అతి వేగంగా విస్తరిస్తుందన్నారు. మన భారత దేశం ఈ మధు మేహ వ్యాధికి కేంద్ర బిందువుగా ఉందన్నారు. మధుమేహం రాకుండా ప్రతి రోజు వ్యాయామం చేయాలని, వెజిటేబుల్స్ ఎక్కువుగా తినాలని మితమైన ఆహారం తీసుకోవాలన్నారు. మద్యపానం, మాంసాహారానికి దూరంగా ఉండాలని తెలిపారు. క్రమం తప్పకుండా గ్లూకోజ్, కిడ్నీ, గుండె, కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. గ్రామ సర్పంచ్ గంగ నర్సు రాజం మాట్లాడుతూ లయన్స్‌క్లబ్ వారు మొట్టమొదటిగా చలిగల్ గ్రామంలో రోగనిర్ధారణ పరీక్షల శిబిరం ఏర్పాటు చేయడం అభినంద నీయమని అన్నారు. భవిష్యత్‌లో కంటి శస్త్ర చికిత్సల శిబిరం కూడా ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ జిల్లా బాధ్యులు శ్రీరాములు సుదర్శన్, ఉపాధ్యక్షులు మానవూరి శ్రీనివాస్, వెంకటేశ్వరరావు, కోశాధికారి గంగాధర్, లయన్స్‌క్లబ్ సభ్యులు శ్రీనివాస్, అక్షర ప్రసాద్, శ్రీహరి, ఉప సర్పంచ్ పద్మ, తిరుపతి, వార్డు మెంబర్స్ మరియు ప్రజలు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం

మేడిపల్లి, ప్రభాతవార్త




మండలంలోని రాజోగిపేట్ గ్రామంలో భారతీ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. సుమారు వంద మంది పిల్లలను చూసి వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ లహరిమారుతిగౌడ్ మాట్లాడుతూ వైద్య ఖరీదైన ఈ కాలంలో ఉచిత వైద్య శిబిరాలు వల్ల నీరు పేదలకు ఎంతో మేలు కలుగుతుందన్నారు. ప్రజల వైద్య సేవలని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో భారతీ ట్రస్ట్ స్థాపకులు రాచకొండ శ్రీనివాస్, ఆర్ఎంపీ ప్రసాద్, ఇస్మాయిల్, భారతీ ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## అమ్మవారికి వడి బియ్యం, భక్తులకు అన్నదానం

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్ ఆధ్వర్యంలో కన్యకాపరమేశ్వరీ అమ్మవారికి ఆదివారం వడి బియ్యం, భక్తులకు అన్నదానం చేపట్టారు. స్థానిక కల్యాణ్ నగర్‌లో కన్యకాపరమేశ్వరీ పఠం సిద్ధిపేట వాస్తవ్యులు బుక్క శ్రీనివాస్ అయ్యగారు ఈ నెల 10 నుంచి 31 వరకు ప్రత్యేక పూజలు చేపట్టారు. చివరి రోజు అమ్మవారికి వడి బియ్యం, భక్తులకు అన్నదానం నిర్వహించారు. 42వ డివిజన్ పెద్దగా నలమాచు సత్యనారాయణ ఇంట్లో ప్రత్యేక పూజలు చేశారు. ఈ పూజల్లో 42వ డివిజన్ కార్పొరేటర్ బాలరాజ్‌కుమార్ దంపతులు పాల్గొన్నారు.

## కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్తపెల్లి శ్రీనివాస్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ప్రధాన కార్య దర్శిగా కొత్తపెల్లి శ్రీనివాస్ ఎన్ని కయ్యారు. రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్య క్షునిగా కొనసాగుతున్న శ్రీనివాస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హైదరా బాద్‌లో జరిగిన సమా వేశంలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గత పాలకవర్గంలో రాష్ట్ర కోశాధికారిగా పనిచేశారు. పట్టణంలోని అర్యవైశ్య సంఘం అధ్యక్షుడు అల్లాడి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు కటకం సత్తయ్య, కోత్తపల్లి శ్రీధర్, చిలువేరు మారుతి తదితరులు శుబాకాంక్షలు తెలిపారు.

## మహాత్మ జ్యోతిబాపూలే హాస్టల్ విద్యార్థులకు జ్వరాలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూరు మహాత్మ జ్యోతిబాపూలే హాస్టల్ విద్యార్థులకు విష జర్వాలు ప్రబలి తీవ్ర అస్వస్థతకు గురియ్యారు. అదివారం హాస్టలో విద్యార్థులు జర్వలతో భాద పడుతున్న విద్యా ర్ధులను ఇంటికి పంపించారు. హాస్టల్‌లోని విద్యార్థులకు జర్వాలు వచ్చాయని వైస్ ప్రిన్సిపల్ గట్టయ్య తెలిపారు. మొత్తం విద్యార్థులు 32 మందికి జర్వం రావడంతో ఇంటికి పంపిచడం జరిగిందని తెలిపారు. కోంత మంది హాస్టల్‌లో విద్యార్ధులు ఉన్నారని వారిని వైద్యం అందించి ఇంటికి పంపిచడం జరుగుతుందని అన్నారు.

## నగదు అప్పగింత

కోరుట్ల, ప్రభాతవార్త



గంబీర్‌పూర్ గ్రామానికి చెందిన గొల్లమాడ వెంకటమ్మ అనే మహిళ కోరుట్ల-మంచిర్యాల్ రూట్ ఆర్టీసీ బస్ 9678నెంబర్‌లో రూ. 50వేలు మరచిపోగా అట్టి నగదు ఆర్టీసీ కండక్టర్ సరిత అప్పగించింది. వివరాల ప్రకారం వెంకటమ్మ గంబీర్‌పూర్ నుండి పొలాసకు వెళ్దామని వచ్చి కోరుట్ల బస్టాండ్‌లో దిగి మంచిర్యాల్ బస్ ఎక్కి కండక్టర్ వెనక సీట్లో బ్యాగ్ పెటి అత్యవసరంగా ఫోన్ రావడంతో బ్యాగ్‌ను మరిచిపోయి వేరే బస్సులో ఎక్కింది. బ్యాగ్ మరిచి పోయిన సంగతి గుర్తుకు వచ్చిన మహిళా ఆన్ డ్యూటీ కంట్రోలర్ కిషన్‌రావుకు విషయం చెప్పింది. వెంటనే ఆయన వెంటనే కండక్టర్‌కు ఫోన్ చేయడంతో అప్పటికే బస్సు బయలుదేరి కోరుట్ల సాయిబాబా మందిరం వెళ్లగానే అక్కడే బస్‌ను నిలిపి ఆమెకు నగదును అందజేశారు. కాగా కండక్టర్, కంట్రోలర్‌లను డిపో మేనేజర్, ట్రాఫిక్ సూపరెండెంట్‌లు అభినందించారు.

## బైక్ కొనివ్వలేదని యువకుడి ఆత్మహత్య

మేడిపల్లి, ప్రభాతవార్త



మండలంలోని విలయతాబాద్‌కు చెందిన తోకల వంశీ (17)అనే యువకుడు బైక్ కొనివ్వ లేదని మనస్థాపానికి గురై ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య పాల్పడ్డ సంఘటన ఆదివారం ఉదయం చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం వంశీ అనే యువకుడు తన తల్లిదండ్రులు బైక్ కొనివ్వలేదని తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు. ఆదివారం ఉదయం 11గంటలకు ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు వివరించారు. మృతుని తల్లి జల ఫిర్యాదు మేరకు కేసు నమోద చేసుకొని దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు ఎఎస్సై హసన్ మహ్మద్ తెలిపారు.

# ఓసీల డిమాండ్లు పరిష్కరించకపోతే ప్రగతిభవన్ ముట్టడి

### ఓసి సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు రామారావు

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త: ఓసీల్లోని పేదల సంక్షేమం కోసం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కెసిఆర్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఓసి సామాజిక సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు అన్నారు. ఆగస్టు 22లోగా అమలు చేయకుంటే ఆగస్టు 24న వేలాది మందితో ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఆదివారం కరీంనగర్ పట్టణంలో ఓసి సమాఖ్య కార్యాలయంలో ఓసి సంఘాల జేఏసీ నాయకులతో జరిగిన సమావేశంలో మాట్లాడారు. స్వాతంత్ర్య దినోత్సవ వజ్రోత్సవ వేడుకలు ముగించే 22లోగా సీఎం కెసిఆర్ ఓసిలకు ఇచ్చిన హామీలను అధికారికంగా ప్రకటించాలని లేకుంటే 24న సిఎం క్యాంపు కార్యాలయం, మంత్రుల అధికార నివాసాలను ఓసీ సంఘాల జేఏసీ ఆద్వర్యంలో వేలాది మందితో ముట్టడించి తమ సత్తా చూపించాలని సమావేశంలో నిర్ణయించి నట్లు వెల్లడించారు. 5 వేల కోట్లతో రెడ్డి కార్పోరేషన్, 1000 కోట్లతో వైశ్య కార్పోరేషన్ ఇతర ఓసి పేదల సంక్షేమానికి వెయ్యి కోట్ల నిధులు కేటా యిస్తామన్న హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈడబ్ల్యూఎస్ విద్యార్థుల కోసం ప్రతి జిల్లా కేంద్రంలో గురుకుల కళాశాల స్టడీ సర్కిల్‌లు, ప్రతి నియోజకవర్గ కేంద్రంలో గురుకుల పాఠశాల ఏర్పాటు చేయాలని కోరారు. విదేశీ విద్య కోసం 25 లక్షల ఆర్థిక సాయం అందజేయాలని డిమాండ్ చేశారు. పేదలకు ఆర్థిక ప్రాతిపదికన విద్య, ఉద్యోగాల్లో,



సంక్షేమ రంగాల్లో సమ న్యాయం జరగాలన్నదే తమ ధ్యేయమని అన్నారు. సమావేశంలో రెడ్డి సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు అప్పమ్మగారి రాంరెడ్డి, ఆర్యవైశ్య సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు బుస్సా శ్రీనివాస్, బ్రాహ్మణ సంఘాల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు చెన్నమనేని పురుషోత్తం రావు, కమ్మ సేవా సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగవరపు రామకృష్ణా ప్రసాద్, వెలమ సంఘాల జేసీ రాష్ట్ర అధ్యక్షుడు చెన్నమనేని పురుషోత్తమరావు, బ్రాహ్మణ సంఘాల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు వెన్నంపల్లి జగన్మోహర్ శర్మ, కమ్మ సేవా సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగవరపు రామకృష్ణా ప్రసాద్‌లతో పాటు జిల్లా నాయకులున్నారు.

# పెద్దమ్మతల్లికి తిరుగువారం బోనాలు

కరీంనగర్ కల్చరల్, ప్రభాతవార్త:



నగరంలోని కాపువాడ, హౌజింగ్‌బోర్డు కాలనీ ముదిరాజ్ కులబాంధవులు కాలనీలో ఆదివారం పెద్దమ్మతల్లికి తిరుగువారం బోనాలు ఘనంగా సమర్పించారు. ఊరేగింపుగా తరలివచ్చి అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అందరినీ చల్లగా చూడాలని వేడుకున్నారు. సంఘ సభ్యులందరి విజ్ఞప్తి మేరకు బొమ్మకల్ సర్పంచ్ పురమల్ల శ్రీనివాస్ లక్షరూపాయలు విలువ చేసే ఐమాస్ లైట్లను మంజూరీ చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షుడు నగేశ్ ముదిరాజ్, అరిగె రాజయ్య, కోశాధికారి బండారి భూమేశ్, ఉపాధ్యక్షులు నిమ్మల కిషన్, మోతె బాలకిషన్, యమునికి మల్లికార్జున్, గూడెల్లి రాజ్‌కుమార్, బాయి నరేందర్, ప్రచార కార్యదర్శి బోయిని నాగరాజు, కూస సత్యనారాయణ, తిరుపతి విష్ణువర్ధన్, కూన నరేందర్ తదితరులున్నారు.

# పేదల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

చందుర్తి, ప్రభాతవార్త :



పేదల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యమని, పేదలకు టిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య అన్నారు. చందుర్తి మండలం నర్సింగాపూర్, మర్రిగడ్డ, రామారావుపల్లె, దేవునితండా గ్రామాలకు చెందిన చింతపంటి లస్మవ్వ, హనా మ్రండ్లు, భూక్య వసంత, రాజయ్య, లింగారెడ్డి తదితరులకు మంజూరైన లక్షా 16 వేల ఐదువందల సీఎంఆర్‌ఎఫ్ చెకు ్కలను ఆదివారం టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య ఆధ్వర్యంలో స్థానిక ప్రజాప్రతినిధులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అండగా సంక్షేమం, అభివృద్ధిని చేసుకుంటూ ఎమ్మెల్యే రమేష్‌బాబు సీఎంఆర్‌ఎఫ్ చెకు ్కల మంజూరీకి కృషిచేసిన ఎమ్మెల్యే రమేష్‌బాబు, ముఖ్యమంత్రి కేసీఆర్‌లకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు మరాటి మల్లిక్, సర్పంచులు అయిల్నేని కమలాకర్‌రావు, రాపల్లి గంగాధర్, లింగంపల్లి కరుణాకర్, భూక్య పంతులు నాయక్, కల్పన నరేష్, ఎంపిటిసిలు దారం కావ్యశ్రీ బాల్‌రెడ్డి, యువజన శాఖ అధ్యక్షుడు భూక్య గబ్బర్‌సింగ్, నాయకులు బైరగోని రమేష్, బొప్ప వెంకన్న, ముత్యాల నరేష్, బండి శ్రవణ్, దేవయ్య, లకావత్ శుత్రలాల్, భూక్య శరిలాల్, కత్తి శ్రీనివాస్, మారుపాక మధు, ఏరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పెద్దిగారి మహేష , నేతికుంట రాజు తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి బియ్యం పంపిణీ చేసిన హెల్పింగ్ హాండ్స్ ఉద్యోగులు

మానకొండూర్, ప్రభాతవార్త:



మండలంలోని గట్టుదుద్దెనపల్లి గ్రామానికి చెందిన కండె తేజ ఇటీవల మృతి చెందాడు. ఆదివారం గట్టుదుద్దెనపల్లి గ్రామానికి చెందిన హెల్పింగ్ హాండ్స్ ఉద్యోగులు మృతి చెందిన నిరుపేద కుటుంబాన్ని పరామర్శించి 50కిలోల బియ్యాన్ని అందజేసి, ఆర్థికంగా అన్ని విధాలుగా అండగా అంటూ అదుకుంటామని బాధిత కుటుంబానికి ఉద్యోగులు భరోసా కల్పించారు. గ్రామానికి చెందిన ఉద్యోగులు అందరు కలిసి హెల్పింగ్ హాండ్స్ ఉద్యోగుల పేరుతో పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న హెల్పింగ్ హాండ్స్ ఉద్యోగులను గ్రామ సర్పంచ్ దేవా సతీష్‌రెడ్డి, పలువురు అభినందించారు. గ్రామ ఉద్యోగులైన శ్రీనివాస్, సారయ్య, సంపత్, గాలి శ్రీనివాస్, వెంకటేష్, రాజు, ఉదయ్‌కిరణ్, మహేష్, రాజు, రవి, పరశురాములు, సంపత్, ఓంప్రకాష్, అన్వేష్, సందీప్, సతీష్, స్వామి, అనిల్ అందజేశారు.

# మానేరు మత్తడి దూకినా రైతులకు తప్పని నీటి కష్టాలు

### - 18వ తూం వద్ద కాలువలో పేరుకు పోయిన గుర్రపు డెక్క, పిచ్చిమొక్కలు, ప్లాస్టిక్ వ్యర్థాలు

ముస్తాబాద్, ప్ర'భాతవార్త :





ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి కాళేశ్వరం కట్టి పంటపొలాలకు నీటిని అందించే ప్రయత్నం చేస్తుంటే మానేరు మత్తడి దూకుతున్నా కాలువలో నీటిని వదిలి సుమారు నెల రోజులు గడుస్తున్నా 18 తూం వద్ద కాలువలో పేరుకుపోయిన గుర్రపు డెక్క, పిచ్చిమొక్కలు, ప్లాస్టిక్ వ్యర్థాలతో నీరు రైతుల పొలాలకు చేరక నాటు వేయడానికి నీరులేక ఇబ్బందిపడుతున్నామని వేసిన నాటుకు నీరు అందించడం లేదని పోతుగల్ చాకరు దుబ్బ ప్రాంత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే అధికారులు స్పందించి కాలువలో ఉన్న చెత్తా చెదారాన్ని తొలగించి పొలాలకు నీటిని అందించేలా చేయాలని ఆ ప్రాంత రైతులు వరి వెంకటేష్, జల్ల మల్లేశం, రామరాజ్యం తదితర రైతులు అధికారులను కోరుతున్నారు. ఇట్టి విషమై ఏఈ వంశీకృష్ణను వార్త దినపత్రిక విలేకరి చరవాణిలో వివరణ కోరగా రెండు మూడు రోజుల్లో ఆధునిక టెక్నాలజీ కలిగిన మిషన్ ద్వారా చెత్తను తొలగించే పనులు చేపడతామని తెలిపారు.

# నూతన దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే డా.రసమయి, జివిఆర్

మానకొండూర్, ప్రభాతవార్త:



మండలంలోని లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు రాపాక రమణయ్య కూతురు ప్రియాంక వివాహ వేడుకల్లో ఆదివారం రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, మానకొండూర్ శాసనసభ్యులు డా. రసమయి బాలకిషన్, టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సుడా చైర్మన్ జీవి.రామకృష్ణారావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, సొసైటీ వైస్ చైర్మన్ ఎడ్ల సతీష్, యాదగిరి, గుర్రం కిరణ్, నెల్లి శంకర్, నూతి శ్రీనివాస్, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే రసమయి

మానకొండూర్, ప్రభాతవార్త:



మండలంలోని వెల్ది గ్రామంలో రుద్రవరం రాజేశ్వరికి 12000, సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన చెక్కులను ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ లబ్ధిదారుల ఇంటివద్దకు వెల్లి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణారావు, జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, సర్పంచ్ రుద్రవరం లక్ష్మి, రొడ్డ పృథ్వీరాజ్, ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, నూతి శ్రీనివాస్, నెల్లి శంకర్, గుర్రం కిరణ్, యాదగిరి, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# అర్హులైన అందరికీ పెన్షన్ అందజేయాలి

### -బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

మానకొండూర్, ప్రభాతవార్త:



అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం పెన్షన్ వెంటనే అందజేయాలని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిషాని రామచంద్రం తెలిపారు. ఆదివారం మండల పరిధిలోని లలితాపూర్ గ్రామంలో బీఎస్పీ ఆధ్వర్యంలో పెన్షన్ పోరు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నిషాని రామచంద్రం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నాలుగేల్లుగా నూతన పెన్షన్లను మంజూరు చేయలేదని ఆరోపించారు. మంగళవారం మండల ఎంపీడీవో కార్యాలయం ఎదుట బీఎస్పీ ఆధ్వర్యంలో ధర్నా చేపడుతున్నట్లు తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాలలోని అర్హులైన పెన్షన్ రానీ వారందరూ ధర్నాలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఉపాధ్యక్షుడు కుమ్మరి సంపత్, మండల కన్వీనర్ ఆరెల్లి రాజు, గన్నవరం రమేష్, బీఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం

చందుర్తి, ప్రభాతవార్త :



చందుర్తి మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలో 1996-1997 సంవత్సరం పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం నిర్వ హించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు వారి పాత జ్ఞాపకాలను గుర్తు చేసు కున్నారు. ఈ సందర్భంగా అప్పుడు విద్యా బోధన చేసిన గురువులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుధాకర్, సత్యనారాయణ, సాంబ శివరావు, మారుతి, లింగయ్య, సునీత, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# కంటి ఆసుపత్రి నిర్మాణానికి భూమి

పాలకుర్తి, ప్రభాతవార్త

శంకర విజన్ ఐ సెంటర్, ఆలయ ఫౌండేషన్ సంయుక్త నిర్వహణలో మండలంలోని బసంత నగర్‌లో నిర్మించతలపెట్టిన కంటి ఆసుపత్రి నిర్మాణానికి ఆదివారం భూమి పూజ జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆలయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, మధ్యప్రదేశ్ కమీషనర్, కార్యదర్శి పరికిపండ్ల నరహరి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ... తమిళనాడు రాష్ట్రం కోయంబత్తూరు కేంద్రంగా ఉన్నటువంటి శంకర విజన్ సెంటర్ సహకారంతో బసంతనగర్‌లో కంటి ఆసుపత్రిని నిర్మించడం జరుగుతుందని అన్నారు. చుట్టూ పక్కల గ్రామాల ప్రజలకే



అందిస్తామని అన్నారు. బసంతనగర్‌లో బాధితుల స్క్రీనింగ్ ఉంటుందని, శస్త్ర చికిత్స అవసరమున్న వారిని హైదరాబాద్ తీసుకెళ్లి ఉచితంగా కంటి ఆపరేషన్స్ చేయిస్తామని అన్నారు. నాణ్యతతో బసంతనగర్‌లో నిర్మించతలపెట్టిన ఈ కంటి ఆసుపత్రిలో, ఆప్తమాలజిస్ట్‌లతోపాటు ఐదుగురు స్టాఫ్ ఉంటారని, ఇక్కడికి వచ్చే రోగులందరికీ పరీక్షలు నిర్వహించి హైదరాబాద్‌కు తరలిస్తామని అన్నారు. టెలి మెడిసిన్ ద్వారా కూడా వైద్య సేవలు ఉంటాయని ఆయన అన్నారు. ఈ టెలి మెడిసిన్ విధానం ద్వారా ఇక్కడి కంప్యూటర్ నుంచి కంటిలో వచ్చిన సమస్యలను ప్రపంచంలో ఎక్కడ ఉన్న డాక్టరైనా పరీక్షించే విధంగా ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఇప్పటికే తమ సంస్థ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని, వికలాంగులకు కృత్రిమ అవయవాలు అందించడం జరుగుతుందని, దీనికి తోడు తాజాగా కంటి పరీక్షలు ప్రారంభించడం సంతోషాన్ని ఇస్తుందని అన్నారు. పరికిపండ్ల సత్యనారాయణ సంస్మారణార్థం ఆసుపత్రి నిర్మాణం ఉంటుందని అన్నారు. శంకర విజన్ ఐ సెంటర్ ద్వారా దేశంలోని 12 రాష్ట్రాల్లో కంటి ఆసుపత్రుల ద్వారా సేవలు అందుతున్నాయని నరహరి పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ ఫౌండేషన్ సభ్యులు దయానంద్, ఇతర వాలంటీర్లు ఉన్నారు.

## సందుపట్ల కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షులు

ముస్తాబాద్, ప్రభాతవార్త :



రెడ్డి సంక్షేమ సంఘం ముస్తాబాద్ మండల అధ్యక్షుడు మొర్రాయిపల్లి గ్రామానికి చెందిన సందుపట్ల అంజిరెడ్డి తండ్రి కీ.శే. ఎల్లారెడ్డి గత వారం రోజుల క్రితం మరణించగా, జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం పక్షాన అధ్యక్షులు కూర అంజిరెడ్డి సందుపట్ల వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి అంజిరెడ్డిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఎగుమామిడి కృష్ణారెడ్డి, కనమేని శ్రీనివాస్‌రెడ్డి, కరెడ్ల మల్లారెడ్డి, బొందుగుల దేవిరెడ్డి, ఆరుట్ల మహేష్‌రెడ్డి, జిల్లా యూత్ అధ్యక్షులు ఎడుమల భూపాల్‌రెడ్డి, పాతూరి మహేందర్‌రెడ్డి, సిరిసిల్ల పట్టణ ఉపాధ్యక్షులు కంది భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాలను మరింత విస్తరిస్తాం

**- దళిత రత్న అవార్డు గ్రహీత దేవి లక్ష్మి నర్సయ్య**

పాలకుర్తి, ప్రభాతవార్త.



మండలంలో మరిన్ని సేవా కార్యక్రమాలను విస్తరిస్తామని దళిత రత్న అవార్డు గ్రహీత దేవి లక్ష్మి నర్సయ్య అన్నారు. దళిత రత్న అవార్డు పొందిన సందర్భంగా దేవి లక్ష్మినర్సయ్యకు ఆదివారం బసంతనగర్ జిల్లా పరిషత్ పాఠశాలలో పూర్వ విద్యార్థుల సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. దళిత రత్న అవార్డు గ్రహీత దేవి లక్ష్మి నర్సయ్యకు ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు, సహచర మిత్రులు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. అనంతరం దేవి లక్ష్మి నర్సయ్య మాట్లాడుతూ... సేవా కార్యక్రమాన్ని మరింత విస్తరిస్తామని అన్నారు. కార్యక్రమంలో తిరుపతి రెడ్డి, మల్లేశం, షుకూర్, గోషిక నర్సయ్య, ముష్కె శంకర్, థాహెర్, శంకర్, పెరుమాండ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పోలీసు కానిస్టేబుల్ మోడల్ టెస్ట్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని గాయత్రి డిగ్రీ కాలేజీలో పోలీస్ కానిస్టేబుల్ మోడల్ టెస్ట్ ఆదివారం నిర్వహించారు. అనంతర నిర్వహకులు, డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సీపెల్లి దిలీప్ మాట్లాడుతూ డివైఎఫ్ఐ విద్య, వైద్యం, ఉపాధి, సాధన కై నిత్యం పోరాటం చేస్తుందని, అదే తరుణంలో జిల్లాలో ఎస్సీ, బిసి, స్టడీ సర్కిల్స్ లేకఅనేక మంది అభ్యర్థులు వివిధ పట్టణాలకు వెళ్లి అనేక డబ్బులు వెచ్చించి కోచింగ్ తీసుకోవడం జరుగుతుందని, అయినా కొంత మంది మధ్య, పేద కుటుంబాల నుంచి ఉన్నారని, కాబట్టి వారిని దృష్టిలో పెట్టుకొని వారికి అనుకూలంగా జిల్లా కేంద్రంలో పోలీస్ కానిస్టేబుల్‌కు ప్రయత్నిస్తున్న అభ్యర్థులకు వారి సాధన నైపుణ్యాన్ని పరిక్షించుకోవడాదనికి ఇది ఒక మంచి అవకాశమని అన్నారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు నేతాజీ, శ్రీనివాస్, శివాజీ, వరప్రసాద్ తదితరులున్నారు.

## విద్యుత్ షాక్‌తో మృతి

ప్రభాతవార్త,ఎలిగేడు :





ఎలిగేడు మండలం రాములపల్లె గ్రామానికి చెందిన రేవెల్లి రాజయ్య 50 సంవత్సరాలు అనే వ్యక్తి ఉదయం తన పొలం వద్ద ఉన్న బోరు వైర్‌ను తొలగించే సమయంలో విద్యుత్ వైర్లు పేలిపోయి ఉండడం గమనించక కరెంటు షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందినట్లు జూలపల్లి ఎస్సై వెంకటకృష్ణ తెలిపారు. మృతునికి ఒక కొడుకు,కూతురు ఉన్నారు. మృతుని భార్య,రెవెన్యూ లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు జూలపల్లి ఎస్సై తెలిపారు.

## సిఎం సహాయ నిధి చెక్కు అందజేత

కమాన్‌పూర్, ప్రభాతవార్త.

కమాన్‌పూర్ పంచాయతీ పరిధి కిష్టంపల్లెకు చెందిన కోసన రమేష్ ప్రైవేట్



ఆసుపత్రిలో చికిత్స పొంది జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ ద్వారా సిఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా 36వేల రూపాయల సిఎంఆర్‌ఎఫ్ చెక్కు మంజూరు అయ్యింది. ఈ మేరకు జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ ఆదేశాలతో టిఆర్‌ఎస్ కమాన్‌పూర్ మండల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం లబ్ధిదారుని ఇంటికి స్వయంగా వెళ్లి నాయకులు చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పిన్‌రెడ్డి కిషన్ రెడ్డి, కమాన్‌పూర్ సర్పంచ్ నీలం సరిత శ్రీనివాస్, కమాన్‌పూర్ మండల కో ఆప్షన్ మెంబర్ ఎండి.ఇంతియాజ్, టిఆర్‌ఎస్ పార్టీ నాయకులు రాచకొండ రవి, దామెర సంపత్, దండె కిషన్, గొడిశెల స్వామి, మల్యాల భాస్కర్, సాన సురేష్ తదితరులున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



ఆదివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ని వెంకట పద్మ ఫంక్షన్ హాల్‌లో తెరాసా నాయకులు రేగుంట అశోక్ గౌడ్ కుమారుని వివాహ వేడుకల్లో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, నల్ల ఫౌండేషన్ వ్యవస్థాపకులు నల్ల మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆయన ఆశీర్వదించారు. ఆయనతోపాటు పలువురు నాయకులున్నారు.

## గల్ఫ్ బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటాం

**-జెడ్‌పిటిసి సభ్యులు పుల్కం అనురాధ నర్సయ్య**

గంగాధర,ప్రభాతవార్త..



విదేశంలో ఇటివల గుండెపోటుతో మరణించిన గుండేటి రవి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని జెడ్‌పిటిసి సభ్యులు పుల్కం అనురాధ నర్సయ అన్నారు.తక్షణ సహాయంగా 10వేల రూపాయలు ఆర్థికాహాయం చేశారు. గంగాధర మండల వెంకంపల్లి గ్రామానికి చెందిన గుండేటి రవి గత వారం రోజుల క్రితం దుబాయిలో గుండెపోటుత ఓ మరణించాడు. అప్పులు తీర్చి కుటుంబాన్ని గొప్పగా చూసుకుంటానన్న గంపెడు ఆశతో విదేశం వెళ్ళి మరాత్తు మరణం చెందడంతో అందరిని కలిచివేస్తుంది. స్పందించిన జెడ్‌పిటిసి సభ్యులు పుల్కం అనురాద కుంటుంబానికి ఆర్థికాసహాయంతో పాటు అన్ని విధాలూ ఆదుకుంటామని హామి ఇచ్చారు. మృతుని బార్యకు ఉపాది కల్పిస్తామని అన్నారు. పిల్లలను గురుకుల విద్యాలయంలో చదివిస్తామని హామి ఇచ్చారు. ఈకార్యక్రమంలో గంగాధర సింగిల్‌విండో చైర్మన్ దూలం బాలగౌడ్,గ్రామ సర్పంచ్ ముక్కెర మల్లేశం,ఉపసర్పంచ్ రాజశేఖర్,చందూ,ఐలయ్య,ప్రశాంత్ తదితరులు ఉన్నారు. లయన్స్ క్లబ్ ఆద్వర్యంలో వెంకంపల్లి గ్రామానికి చెందిన గుండెవేణిరవి దుబాయ్ మరణించడంతో మృతుని కుటంబానికి లయన్సు క్లబ్ ఆద్వర్యంలో 11వేల అయివందల రూపాయాల ఆర్థికాసహాయం చేశారు.50 కేజీల బియ్యం దఅందించారు.ఈకార్యక్రమంలో లయన్సు బృందం బాపురెడ్డి,లక్ష్మారెడ్డి, విజేందర్,సర్పంచ్ మేఘరాజు, ఉన్నారు.

## డ్రై డే చేపట్టిన మున్సిపల్ చైర్ పర్సన్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



మంత్రి కెటిఆర్ ఆదేశానుసారం పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతా రెడ్డి తన ఇంట్లో ఉదయం 10గంటలకు, 10 నిమిషాల పాటు ఇంటి పరిసరాలను పరిశుభ్రం చేసి డ్రై డే చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతివార్డులో ప్రతి ఆదివారం ఉదయం 10గంటలకు 10 నిమిషాల పాటు పెద్దపల్లి పట్టణ ప్రజలు తమ ఇళ్లను, పరిసరాలను పరిశుభ్రం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో రామగుండం ట్రాఫిక్ ఎస్ఐ కమలాకర్ ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడిపిన వారికి కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపటం ద్వారా ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉంటాయని అన్నారు. ఆయన వెంట ట్రాఫిక్ సిబ్బంది ఉన్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**- రామగుండం నగర పాలక కమీషనర్ బి.సుమన్ రావు**



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** వర్షా కాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఇంటితోపాటు చుట్టూ పక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని రామగుండం నగర పాలక కమీషనర్ బి.సుమన్ రావు సూచించారు. డ్రై డే కార్యక్రమంలో భాగంగా ఆదివారం కార్పొరేషన్ పరిధిలోని 15వ డివిజన్‌లో కార్పొరేటర్ బదావత్ శంకర్ నాయక్‌తో కలిసి భాస్కర్ రావు నగర్‌లో ఆయన పర్యటించారు. ఇంటింటికి తిరుగుతూ పరిసర ప్రాంతాలను పరిశీలించి ప్రజలకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూల కుండీలు, డ్రమ్ములు, ఎయిర్ కూలర్‌లలో నీరు నిల్వ ఉండటం వల్ల ఇందులో లార్వా పెరిగి దోమలు వ్యాప్తి చెందుతాయని, పగటి పూట మాత్రమే కుట్టే ఎడిఎస్ ఈజిప్ట్ దోమ వల్ల డెంగ్యూ వస్తుందని, ఈ దోమ మంచినీటి నిల్వల్లో వృద్ధి చెందుతుందని అన్నారు. ప్రజల ఆరోగ్య రక్షణ, సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. డివిజన్‌లలో డ్రైనేజీ, కోతులు, కుక్కలు, పందుల సమస్యలతో ఇబ్బందిపడుతున్నామని, తదితర సమస్యలను కమీషనర్ దృష్టికి తీసుకు వచ్చి పరిష్కరించాలని ప్రజలను కోరారు. త్వరలోనే డివిజన్లలోని సమస్యలన్ని పరిష్కరించి ప్రజలకు ఏ విధంగా ఇబ్బంది కలగకుండా చర్యలు చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్యాం కుమార్, సోమేష్, ఉషారాణి, రమాదేవి, భూలక్ష్మి, మీనారాణి, సంఘం సభ్యులు ఆర్.భారతి, పి.మంగమ్మ, అనసూయ, లావణ్య, రజిత, కోమల, పార్వతమ్మ, నాయకులు పాశం శ్రీనివాస్ యాదవ్, గొడిసెల రవి తదితరులున్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- మన ఆరోగ్యం కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ డా. భోగా శ్రావణి**



**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:** వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ చైర్ పర్సన్ డా. భోగా శ్రావణి ప్రవీణ్ అన్నారు. ఆదివారం ఉదయం జగిత్యాలలోని 37వ వార్డులో మన ఆరోగ్యం అనే కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూలర్‌లలో మరియు నీటి తొట్టెలలో నీటి నిల్వలు ఉండి దోమలు వృద్ధి చెదే అవకాశం ఉందని, దోమకాటు వల్ల టైఫాయిడ్,మలేరియా వంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉంటూ మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ బలేయల్లం అశోక్, వార్డ ఆఫీసర్ సతీష్, ఆర్‌పి హరిత, అంగన్‌వాడీ టీచర్ సౌజన్య, కార్యాలయ సిబ్బంది, నాయకులు, అజ్జుభాయ్, అనీల్, మనోజ్, యశ్వంత్, గోవర్ధన్, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 21వ వార్డులో నీటి నిల్వలు ఉన్న చోట ఆయిల్ బాల్స్ వేసిన మున్సిపల్ చైర్ పర్సన్



**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు జగిత్యాలలోని 21వ వార్డులో అక్కడక్కడా ఖాళీ స్థలాలలో నీటి నిల్వలను పరిశీలించిన జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ డా.భోగ శ్రావణి ప్రవీణ్‌లు సందర్శించి ఆ ప్రదేశాలలో నీటి బాల్స్‌ను వేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఎక్కడిక్కడే పరిసాలను పాలకవర్గం మరియు సిబ్బంది పరిశీలించడం జరుగుతుందని అన్నారు. వర్షాకాలం దృష్ట్యా అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని పట్టణ ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఆమె వెంట కౌన్సిలర్ అల్లే గంగా సాగర్, ఎస్ఐ బలే ఎల్లం అశోక్, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వంజరి సంఘ ఆత్మగౌరవ భవనానిక సిఎం స్థలం కేటాయించడం హర్షణీయం

**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :** వంజరి సంఘ ఆత్మగౌరవ భవనానికి సిఎం కెసిఆర్ స్థలం కేటాయించడం హర్షణీయమని తెలంగాణ రాష్ట్ర వంజరి సంఘ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ బొమ్మెల శంకర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలో వంజరి సంఘ సమావేశం నిర్వహించి ఉప్పల్ భాగయూత్‌లో వంజరి కులానికి ఆత్మగౌరవ భవనం స్థలం, నిర్మాణానికి నిధులుమంజూరు చేసిన సిఎం కెసిఆర్ వంజరి కులస్థులకు ఆత్మగౌరవ భవనం కేటాయించే విషయంలో నిర్ణయం తీసుకున్నారు. సిఎం కెసిఆర్, బిసి సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్‌కు, ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, అధ్యక్షుడు కందారి వెంకటేశం, కోశాధికారి కాలేరు అమరేంధర్, సీనియర్ సభ్యులు, పోతన్కొ రాఘవేంధర్, సాల్వేరు చిత్తంలు హర్షం వ్యక్తం చేశారు.

# సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ప్రజాప్రతినిధులు

- పద్దెనిమిది చెక్కులు సుమారు అయిదు లక్షల అరవై రెండు వేల విలువ గలవి
- పార్టీ మండల అధ్యక్షుడు బొంపెల్లి సురేందర్‌రావు
- ఆసుపత్రిపాలై అప్పులపాలు కాకూడదనే సీఎంఆర్‌ఎఫ్ ద్వారా ప్రభుత్వం ఆదుకుంటుంది -జడ్పీటీసీ గుండం నర్సయ్య
- నేరుగా లబ్ధిదారుల ఖాతాలోకి పంపిన ఘనత టిఆర్‌ఎస్ ప్రభుత్వానిది
- ఎంపీ జనగామ శరత్‌రావు - పేద ప్రజలకు అండగా ప్రభుత్వం
- రైతుబంధు అధ్యక్షులు కల్వకుంట్ల గోపాల్‌రావు

**ముస్తాబాద్, ప్రభాతవార్త :** మండలంలోని గూడెం, ఆవునూరు, తుర్కపల్లి, మోహినికుంట గ్రామాల్లో టిఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బొంపెల్లి సురేందర్‌రావు ఆధ్వర్యంలో ఎంపిపీ జనగామ శరత్‌రావు లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు నేరుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిపీ మాట్లాడుతూ మండలంలోని ప్రజలు ఎవరూ అనారోగ్యంతో ఆసుపత్రిలో వైద్యం పొంది బిల్లులు చెల్లించి ఆర్థిక ఇబ్బందులకు గురికాకూడదనే సదుద్దేశ్యంతో మీరు ఆసుపత్రి బిల్లులును మాకు అప్పగించిన వెంటనే మేము సీఎంఆర ఎఫ్ నిధుల కోసం దరఖాస్తు చేసి వీలైనంత ఎక్కువ డబ్బులు లబ్ధిదారులకు వచ్చే విధంగా మంత్రి కేటిఆర్ సహకారంతో కృషిచేస్తున్నామని, ఒక్క రూపాయి దుర్వినియోగం కాకుండా నేరుగా లబ్ధిదారులకే అకౌంట్‌లో డబ్బులు వంపి చెక్కులు ఇస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ పేద ప్రజల పెన్నిధి కాబట్టి వారి సేవలను మీరెప్పుడు మరువకూడదని లబ్ధిదారులతో ఎంపిపీ అన్నారు. జడ్పీటీసీ గుండం నర్సయ్య మాట్లాడుతూ పేద ప్రజలు ఆసుపత్రిపాలై అప్పుల పాలు కాకూడదనే సీఎంఆర్‌ఎఫ్ ద్వారా ప్రభుత్వం ప్రజలను ఆదుకుంటుంది అన్నారు. మోహినికుంటలో చెక్కు పంపిణీ చేసిన రైతుబంధు అధ్యక్షులు కల్వకుంట్ల గోపాల్‌రావు మాట్లాడుతూ పేద ప్రజలకు టిఆర్‌ఎస్ ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు బొంపెల్లి సురంఏదర్‌రావు మాట్లాడుతూ మంత్రి కేటిఆర్ కృషి వల్లనే మనకు ఎన్ని సీఎంఆర్‌ఎఫ్ దరఖాస్తులు చేసుకుంటే అన్ని చెక్కులు ఇవ్వగలుగుతున్నామని అన్నారు. 18 చెక్కులు సుమారు 5,62000 రూపాయలు విలువ గలవి లబ్ధిదారులకు ఇవ్వడం జరిగింద ˇన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు కేసీఆర్, కేటిఆర్, మండల ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, టిఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అసెంబ్లీలో ప్రకటించిన జీవోలను విడుదల చేయాలి

**- 7వ రోజుకు వీఆర్‌ఏల నిరవధిక సమ్మె**



**కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ అసెంబ్లీలో ప్రకటించిన హామీల జీవోలను వెంటనే విడుదల చేయాలని వీఆర్ఏ కరీంనగర్ జిల్లా జేఏసీ చైర్మన్ నలువాల మల్లేశం, డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ జిల్లా అధ్యక్షుడు చెట్టి రవిలు డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రకటించిన వీఆర్‌ఏలకు పేస్కేలు, ప్రమోషన్లు, వారసులకు ఉద్యోగాల జీవో విడుదల చేయాలని కోరుతూ కలెక్టరేట్ ఎదుట చేపట్టిన నిరవధిక సమ్మె 7వ రోజుకు చేరుకుంది. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కెసిఆర్ అసెంబ్లీ ప్రకటన చేసి 23 నెలలుగా గడిచినా పట్టించుకోకపోవడం అన్యాయమని, చాలీచాలని జీతాలతో వెట్టిచాకిరీ చేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా జేఏసీ సెక్రటరీ జనరల్ కిన్నెర కొమురయ్య, జేఏసీ కన్వీనర్ పూరెల్ల మధు, కో కన్వీనర్ నలువాల సాయికిషోర్, డైరెక్ట్ రిక్రూట్ వీఆర్‌ఏల సంఘం జిల్లా అధ్యక్షుడు చెట్టిరవి, సంపత్ వర్మ, గాజుల తిరుపతి, హరీష్, సురేష్, అందెరవి తదితరులున్నారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రతి ఆదివారం నిల్వ ఉన్న నీటిని తొలగించే కార్యక్రమం

**- మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి**



**వేములవాడ, ప్రభాతవార్త :** మంత్రి కేటిఆర్ పిలుపు మేరకు వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రతి ఆదివారం ఇంట్లో కుండీలలో నీరు నిల్వకుండా ఉండడానికి 10 గంటల 10 నిమిషాలకు నీటిని తొలగించే కార్యక్రమాన్ని చేపట్టినట్లు వేములవాడ మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి రాజు అన్నారు. మంత్రి కేటిఆర్ పిలుపు మేరకు చైర్‌పర్సన్ మాధవి ఆదివారం నాడు 10 గంటల 10 నిమిషాలకు వారి నివాసంలో కుండీలలో నిల్వ ఉన్న నీటిని తొలగించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలు వారి ఇంటిలో పూల కుండీలు, కూలర్‌లు, ఇంటి చుట్టూ పరిసర ప్రాంతాల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించాలని సూచించారు. వర్షాకాలంలో నీరు నిల్వ ఉండడం వల్ల లార్వా ఎక్కువగా వృద్ధి చెంది డెంగ్యూ, మలేరియా వంటి రోగాలు వ్యాప్తి అధికమవుతుందని, దీనివల్ల ప్రజలు రోగాలబారిన పడతారన్నారు. ప్రజలు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకొని వారి ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలన్నారు.

## బీసీ వసతి గృహాలను ఆకస్మిక తనిఖీ చేసిన వసతి గృహ అభివృద్ధి అధికారి

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:** జగితాల్య జిల్లా బీసీ సంక్షేమ శాఖ పధిలోని కళాశాల బాలుర వసతి గృహంను ఆదివారం మధ్యాహ్నం జిల్లా బీసీ అభివృద్ధి అధికారి సాయిబాబా ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలోని విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ డిగ్రీ, ఇంటర్మీడియట్ విద్యార్థులకు పరీక్షలు జరుగుతున్నందున విద్యార్థులందరూ కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలన్నారు. వర్షాకాలంలో వచ్చేటువంటి సీజనల్ వ్యాధుల గురించి వివరించారు. పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వసతి గృహంలో శానిటేషన్‌ను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు సలహాలు ఇచ్చారు.



# కన్నుల పండువగా శ్రీ హనుమాన్ దేవాలయం విగ్రహా ప్రతిష్ట

**- భక్తి పారవశ్యంతో పాల్గొన్న ప్రజలు**



**మంథని - ప్రభాతవార్త:** తాను సంపాదించిన దానిలో కొంత భాగం సేవాకార్యక్రమాలకు వినియోగించాలని అదేవిధంగా దైవకార్యక్రమాల్లో పాల్గొంటూ అందరిలో దైవభక్తిని పెంచేవిధంగా తాను పుట్టిన గ్రామంలో దేవాలయాన్ని నిర్మించటంతో పాటు అంగరంగ వైభవంగా విగ్రహాప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించిన మాజీ ఎంపిటిసి వ్యాపార వేత్త శీలం స్వరూప జనార్ధన్‌రెడ్డి దంపతులు అందరి మన్ననలను అందుకున్నారు. వివరాల్లోకి వెలితే మంథని మండలం ఎక్లాస్‌పూర్ గ్రామంలో శ్రీహానుమాన్ దేవాలయాన్ని తన స్వంత ఖర్చులు దాదాపు రూ.15లక్షలతో నిరి ్మంచి దానిలో విగ్రహాప్రతిష్టాపపన కార్యక్రమాన్ని మూడు రోజుల నుండి వేదపండితుల సమక్షంలో నిర్వహించి ఆదివారం విగ్రహాప్రతిష్ట పూర్ణహాతితో కార్యాక్రమాన్ని పూర్తిచేశారు. ఎక్లాస్‌పూర్ గ్రామంలోని నడిబొడ్డున హానుమాన్ దేవాలయాన్ని నిర్మించటంతో పాటు అత్యంత వైభవంగా ఆయన విగ్రహా ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా మొదటిరోజు సర్వతో భద్ర, యోగిని, క్షేత్రపాలక, మాతృక, నవగ్రహా ప్రతిష్ట, దేవతాస్థాపన, అభిషేకాలు, పూజలు, జలాధివాసం, నిర్వహించారు. అదేవిధంగా రెండవరోజు శనివారం స్థాపితాదేవతల పూజలు, అభిషేకాలు, హోమాలు, మూల మంత్ర హవనం, ధాన్యాధివాసం, ఫలాదివాసం, పుష్పాదివాసాన్ని అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య శోభాయమానంగా నిర్వహించారు అదేవిదంగా శీలం జనార్ధన్‌రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో హోమగుండా కార్యక్రమాన్ని నిర్వహించారు. కాగా చివరిరోజైన ఆదివారం ఉదయం 9గంటలకు యంత్రస్థాపన, విగ్రహాప్రతిష్టాపన కార్యక్రమాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. కాగా ఈ విగ్రహాప్రతిష్టాపన కార ్యక్రమానికి పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధు, బిజెపి రాష్ట్ర నాయకుడు చందుపట్ల సునిల్‌రెడ్డి , సీనియర్ నాయకుడు కర్రు నాగయ్య, ఎంపిపి కొండ శంకర్, జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, స్థానిక సర్పంచ్ చెన్నవేన సదానందం, ఎంపిటిసి పెంద్రి చైతన్య ప్రభాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ జంజర్ల పల్లవి శేఖర్, మంథని మాజీ సర్పంచ్ ఒడ్నాల శ్రీనివాస్, సింగిల్‌విండో వైస్ చైర్మన్ బెల్లంకొండ ప్రకాశ్‌రెడ్డి, డైక్టర్ ఆకుల రాజబాబు, రైతుబంధు అధ్యక్షుడు ఆకుల కిరణ్, మాజీ ఎంపిటిసి బెల్లంకొండ సత్యనారాయణరెడ్డి , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆజీంఖాన్‌తో పాటు రెడ్డి సంఘం నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా దేవాలయం ప్రతిష్టకర్త శీలం జనార్దన్‌రెడ్డి దంపతులను పలువురు ఘనంగా సన్మాంచారు. గ్రామంలో నూతనంగా హనుమాన్ దేవాలయాన్ని నిర్మించటంతో పాటు విగ్రహాప్రతిష్ట కార్యక్రమాన్ని స్వయంగా నిర్వహించిన జనార్ధన్‌రెడ్డి కుటుంబ సభ్యులను గ్రామస్థులు అభినందించారు.

# సీజనల్ వ్యాధులు రాకుండా నగరపాలక సంస్థ చర్యలు

**- రాజీవ్ గాంధీ పార్కు అభివృద్ధికి నిధులు కేటాయిస్తాం - నగర మేయర్ సునీల్‌రావు**




**కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:** సీజనల్ వ్యాధులు రాకుండా నగరపాలక సంస్థ ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని నగర మేయర్ సునీల్‌రావు అన్నారు. అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్, మున్సిపల్ కమిషనర్ సేవా ఇస్లావత్‌తో కలిసి నగరంలో పలు డివిజన్లలో పర్యటించి దోమల అభివృద్ధి చెందకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ప్రతి ఇంటికి తిరుగుతూ వాల్‌పోస్టర్ల ద్వారా సమాచారం తెలియజేస్తూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. మెడికల్ క్యాంపులు, కోవిడ్ వ్యాక్సినేషన్ ఏర్పాట్లను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రజలందరూ ప్రభుత్వ ఆదేశాల మేరకు డ్రైడే, ఫ్రైడేలను తప్పనిసరిగా పాటించాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అధికారులకు సహకరించాలన్నారు. ఈ సంధర్భంగా మేయర్ సునీల్‌రావు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు నగరపాలక సంస్థ ఆద్వర్యంలో పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధుల నివారణపై చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రతి శుక్రవారం ఫ్రైడే, ఆదివారం డ్రైడే కార్యక్రమాలు నగరవ్యాప్తంగా



ప్రతి డివిజన్‌లో చేపడుతున్నట్లు తెలియజేశారు. డ్రైడే, ఫ్రైడే కార్యక్రమాల ద్వారా సీజనల్ వ్యాధుల నుంచి రక్షించేందుకు చర్యలు చేపడుతూనే ప్రజలకు అధికారులు అవగాహన కల్పిస్తున్నారన్నారు. ఇంటిపరిసర ప్రాంతాల్లోని వస్తువుల్లో ,ఖాళీ ప్రదేశాల్లో నీటి నిల్వలు ఉండకుండా చూడాలని అన్నారు. గతంలో నగరంలో చాలా మంది డెంగ్యూ బారిన పడి ఇబ్బందులకు గురయ్యారని , అప్పటి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ముందస్తు చర్యలు చేపట్టి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. నగర ప్రజలందరూ ప్రభుత్వ ఆదేశాల పాటిస్తూ ఆరోగ్యవంతమైన జీవనం సాగించాలన్నారు. శుక్రవారం, ఆదివారం డ్రైడే, ఫ్రైడేలను పాటించి విషజ్వరాలు ప్రబలకుండా ప్రజలు అధికారులకు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి కమిషనర్ త్రియంబకేశ్వర్, డిఈ లక్ష్మారెడ్డి, సానిటేషన్ సూపర్‌వైజర్ రాజమనోహర్, వైద్య సిబ్బంది, పారిశుద్ధ్య సిబ్బంది, ప్రజలు, అధికారులు పాల్గొన్నారు.

# ఎస్‌టి బ్యాక్ గాల్ పోస్టుల నియామకపు ఉత్తర్వుల అందజేత

**- స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా నియామకపు ఉత్తర్వులు అందజేసిన సింగరేణి డైరెక్టర్లు**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఎస్సీ బ్యాక్ లాగ్ పోస్టులను సింగరేణి సంస్థ సిఅండ్ఎండి చొరవతో త్వరితగతిన పూర్తి చేసి సెలెక్ట్ అయిన వారికి నియామకపు ఉత్తర్వులను అందజేశారు. ఈ మేరకు ఆర్జీ 1 ఏరియాలో బదిలీ వర్కర్స్ ఎస్‌టి స్పెషల్ డ్రైవ్ నియామకపు ఉత్తర్వుల అందజేత కార్యక్రమాన్ని ఆదివారం జిఎం కల్వల నారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సింగరేణి డైరెక్టర్లు ఎస్.చంద్రశేఖర్, ఎన్.బలరాంలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు గత కొన్ని సంవత్సరాలుగా నిరీక్షిస్తున్న షెడ్యూల్డ్ ట్రైబ్ ఉద్యోగాల నియామకపు ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి డైరెక్టర్లు మాట్లాడుతూ ఈ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసిన సుమారు 309 మందికి ఒకే దఫా సింగరేణి నియామకపు ఉత్తర్వులను అందించడం ఒక పండగ వాతావరణంలా ఉందని అన్నారు. నూతనంగా జాయిన్ కాబోతున్న ఉద్యోగులు ఇప్పటి పరిస్థితులకు అనుగుణంగా పని నైపుణ్యాన్ని మెరుగు పరుచుకొని కంపెనీ పురోభివృద్ధికి పాటు పడాలని అన్నారు. టిబిజికెఎస్ అధ్యక్షులు బి.వెంకట్రావ్, ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, జిఎం పర్సనల్ కార్పొరేట్ బి.ఆనంద రావు, జిఎం పర్సనల్ వెల్ఫేర్ కార్పొరేట్ కె.బసవయ్య, పర్సనల్ డిజిఎం సిహెచ్.లక్ష్మినారాయణ, టిబిజికెఎస్ ఉపాధ్యక్షులు గండ్ర దామోదర్ రావు, జిఎం కార్పొరేట్ రవి ప్రసాద్, ఇతర అధికారులు కార్యక్రమంలో ఉన్నారు.



## దళితులను ధనవంతులుగా చేయడమే సిఎం కేసీఆర్ లక్ష్యం

**- మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు**

**జమ్మికుంట, ప్రభాత వార్త:** దళితులను ధనవంతులుగా చేయడమే సిఎం కేసీఆర్ లక్ష్యమని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న దళిత బంధు పథకం ద్వారా జమ్మికుంట మున్సిపల్ పరిధిలో జొడికల రాజయ్య, లక్ష్మి, రాజేశ్వరి, రజిత, శ్రీమల యూనిట్‌గా ఏర్పడి తీసుకున్న లారీని మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు ప్రారంభించారు. అదే విధంగా కొలువురి లక్ష్మి సమ్మక్క ఫుట్‌వేర్ షాపును ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ టిఆర్ఎస్ సీనియర్ నాయకులు పొనగంటి మల్లయ్య, కౌన్సిలర్లు కుతాడి రాజయ్య, శ్రీపతి నరేష్, పాతకాల రమేష్, మార్కెట్ వైస్ చైర్మన్ టంగుటూరి రాజ్‌కుమార్, యూత్ నాయకులు సాయిని రవి, మొలుగు దీలిప్, చింటు తదితరులు పాల్గొన్నారు.

# కంటి జబ్బుల పట్ల అశ్రద్ధ వహించవద్దు

**- ఉచిత నేత్ర శస్త్ర చికిత్సలు విజయవంతం - జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**



**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:** కంటి జబ్బుల పట్ల అశ్రద్ధ వహించవద్దని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్‌కు చెందిన పావణి కంటి ఆస్పత్రిలో అపి, రోటరి క్లబ్ సహకారంతో జగిత్యాల నియోజకవర్గానికి చెందిన వారికి కంటి శస్త్ర చికిత్సలు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కంటి శస్త్ర చికిత్స ల అనంతరం ఉచిత మందులు, కంటి అద్దాలను జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమాక్ , ఎల్ఎం కొప్పుల చారిటబుల్ ట్రస్టు చైర్ పర్సన్ కొప్పుల స్నేహలత, మాకునూరి రాధికలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డా. విజయ్ , నాయకులు రాజిరెడ్డి, ఆస్పత్రి సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిలిచి ఉండే నీటితో ప్రమాదం

**- మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ**



**చొప్పదండి ప్రభాతవార్త:** ఇంటి పరిసరాలలో వర్షపు నీరు నిలిచి ఉంటే ప్రమాదమని మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ అన్నారు. ఈమేరకు పట్టణంలోని పలు వార్డులలో తిరిగి ఇంటి పరిసరాలను పరిశీలించారు. చాలా ఇండ్లల్లో నీరు నిలిచి ఉండే ప్రాంతాలను, ఇంటి అవరణలో గల పాత పాడుబడ్డవస్తువులలో నీటినిల్వలు ఉండవద్దని సూచించారు. ఆనీటి నిల్వలు ఉంటే వాటిపై దోమలు ఇతర క్రిమి కీటకాలు చేరి డెంగ్యూ లాంటి వ్యాదులు వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు. ప్రతి ఇంటి ఆవరణలో నీటి నిల్వలు ఉండకుండా జాగ్రత్తలు వహించడంతోపాటు మొక్కలను పెంపు చేయాలని సూచించారు. ప్రతి ఆదివారం 10 నిమిషాల సమయం కేటాయిస్తే వీటిని నివరించవచ్చని అన్నారు. పట్టణ ప్రజలు జాగ్రత్తలు వహించకుంటే అనారోగ్యపాలౌతారని అన్నారు.

# ఇంటర్నేషనల్ వండర్‌బుక్ ఆఫ్ రికార్డులో ఆశ్రిత్‌కు స్థానం

**కరీంనగర్ భగత్‌నగర్, ప్రభాతవార్త:** కరీంనగర్ పట్టణానికి చెందిన రేగుచెట్టు అత్రిత్ పెయింటింగ్‌లో ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించాడు. స్థానిక భగత్‌నగర్‌కు చెందిన నాగలక్ష్మి శ్రీనివాస్‌ల కుమారుడైన ఆశిత్ చిన్నప్పటి నుంచి పెయింటింగ్ అంటే ఎక్కువగా ఇష్టపడేవాడు. తల్లిదండ్రులు, శిక్షకులైన సత్యప్రకాశ్ గ్రాఫాలజిస్టు, మెంటర్ కేవలం 21 రోజులలో 111 పెయింటింగ్స్ వేసి ఈ ఘనత సాధించినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ పెయింటింగ్‌లో సామాజిక స్పృహ కల్పించే చెట్లను కాపాడడం , డూడ్‌ల్స్, పెన్సిల్ స్కెచెస్ వంటి అంశాలకు సంబంధించిన పెయింటింగ్స్ గీశాడు. దీనికి గాను ఆశిత్ రోజుకు 10 గంటలు శ్రమించాడు. సంస్థ ప్రతినిధులైన తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ సింగారపు శివరామకృష్ణ వీటిని పరిశీలించి తక్కువ సమయంలో ఎక్కువ బొమ్మలు వేసినందుకు సర్టిఫికెట్, మోడల్‌తో సత్కరించారు. తమ కుమారుడి విజయం పట్ల తల్లిదండ్రులు కుటుంబసభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.



## హైస్కూల్ భవన నిర్మాణ పనులను పరిశీలించిన తెరాస పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య

**ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త :**

రాష్ట్ర ఐటీ, పురపాలకశాఖ మంత్రి కేటిఆర్ ప్రతిష్టాత్మకంగా మంజూరు చేసిన ఎనిమిది కోట్ల రూపాయల వ్యయంతోఎల్లారెడ్డిపేట హైస్కూల్లో నిర్మిస్తున్న భవన నిర్మాణ పనులను తెరాస పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా తోట ఆగయ్య మాట్లాడుతూ హైదరాబాద్ మెగా కంపెనీ ఆధ్వర్యంలో నిర్మాణ పనులు నాణ్యతతో చకచకా జరుగుతున్నాయని, దసరా పండుగ నాటికి ప్రారంభోత్సవం చేసుకోవాలనే లక్ష్యంతో పనులు చేస్తున్నట్లు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకట్రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బండారి బాల్రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, టిఆర్ఎస్ పార్టీ మండల వైస్ ప్రెసిడెంట్ మురళీమోహన్గౌడ్, ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు ఎడ్ల సందీప్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు పందిర్ల పర్శరాములుగౌడ్, ఎనగందుల నర్సింలు, వార్డు సభ్యులు ద్యాగం లక్ష్మీనారాయణ, కొర్రి ప్రమోద్, ప్రకాష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



## వివాహ వేడుకల్లో ప్రజాప్రతినిధులు, నేతలు

**తంగళపల్లి, ప్రభాతవార్త :**

సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రగుడులోని సాయి మణికంఠ ఫంక్షన్ హాల్లో ఆదివారం జరిగిన రగుడుకు చెందిన దొంతుల అఖిల-రంజిత్ యాదవ్ల వివాహానికి టిఆర్ఎస్ సీనియర్ నేత, యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు మిరాల బాస్కర్ యాదవ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వీరితో పాటు పీఎసిఎస్ చైర్మన్ బండ నర్సయ్య యాదవ్, వేములవాడ ఎంపీపీ బండ మల్లేశం యాదవ్, టిఆర్ఎస్వి రాష్ట్ర నేత జక్కుల నాగరాజు యాదవ్, యాదవ సంఘం రాష్ట్ర నాయకులు వీరవేణి మల్లేశం యాదవ్, తంగళపల్లి మండల యాదవ సంఘం అధ్యక్షుడు బండి దేవేందర్ యాదవ్, ఎల్లారెడ్డిపేట ఎంపీపీ పిల్లి కిషన్, బండారి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



## గంగమ్మ గుడివద్ద బోరు బావికి భూమిపూజ

**రుద్రంగి, ప్రభాతవార్త :**

ప్రజల సౌకర్యార్థం, గంగపుత్రుల కోరిక మేరకు కోనేరు నిర్మించే గంగమ్మ కమాన్ వద్ద బోరు మోటార్ కోసం సర్పంచ్ తర్రె ప్రభలత మనోహర్ పాలకవర్గంతో కలిసి భూమిపూజ చేశారు. గంగ స్నానం కోసం గంగపుత్రులు మరియు గ్రామ ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లకుండా గంగమ్మ కమాన్ వద్ద కోనేరు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి చెలుకల తిరుపతి, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు తర్రె మనోహర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్రం గంగనర్సయ్య, వార్డు మెంబర్లు పిడుగు లచ్చిరెడ్డి, పల్లి గంగాధర్, గుగ్గిళ్ల వెంకటేష్, అభిలాష్, యాదయ్య, మనోజ్, నర్సింగ్, గంగపుత్ర సోదరులు ద్యావళ్ల రవి, శంకర్, గణేష్, భూమయ్య, ఏళ్లకొండ గంగారాం, దేసవేని భూమన్న, ఎకిలాపురం నర్సయ్య పాల్గొన్నారు.

## బాధితులను శక్తి మేరకు ఆదుకోవడం మనిషి లక్షణం

### -ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి

**వాజేడు ప్రభాతవార్త ::**

గోదావరి వరద ముంపు బాధితులకు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించిన వరద సహాయం అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఆలస్యం చేయడం సరైంది కాదని, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. ఆదివారం వాజేడు మండలంలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఏజెన్సీ ప్రాంతంలో గోదావరి వరద బాధితులకు చేయూతనందించే కార్యక్రమం చేపట్టింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా




హాజరైన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి పాల్గొని వాజేడు మండలంలోని కృష్ణాపురం, కడెకల్ గ్రామాల్లో గోదావరి వరద ముంపు బాధితులకు 9 రకాల నిత్యావసర సరుకులు 120 కుటుంబాలకు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ .. వరద బాధితుల కోసం తెలంగాణ రాష్ట్ర తమ శక్తి మేరకు సహాయం చేయడం మనిషి యొక్క సహజ లక్షణం అని అన్నారు. వరద ఉధృతికి ఏజెన్సీ ప్రాంతం పూర్తిగా ముంపుకు గురైంది. ముంపు ప్రాంతాల పర్యటనకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ముంపు బాధితులకు కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సాయం అందిస్తానని హామీ ఇచ్చారని, కానీ ఇంతవరకు ఆ హామీ అమలు కాలేదని అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన వరద బాధితుకలు సహాయం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కే.జంగయ్య, ప్రధాన కార్యదర్శి చావా రవి, ములుగు జిల్లా అధ్యక్షులు గొప్పనసమ్మారావు, ప్రధాన కార్యదర్శి వాసుదేవరెడ్డి, నాయకులు లక్ష్మీ, చెంచయ్య, సమ్మయ్య, వెంకటస్వామి, సాంబశివరావు, సీపీయం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు, ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు దావూద్, లక్ష్మయ్య, మండల నాయకులు దామోదర్, దేవేందర్, విజయబాబు, యాలం అచ్చయ్య పాల్గొన్నారు.



# కాకతీయుల కళా సంపద ఎంతో అద్భుతం ....!

**బంజర ఎల్లాపురం గుట్టలో కాకతీయుల నిర్మాణాలు**

**నర్సింహస్వామి గుడి, గుట్టపై చెక్కబడిన హనుమాన్ విగ్రహం**

**పురావస్తు శాఖ అధికారులు సందర్శిస్తే వెలుగులోకి రానున్న గుట్ట**

**ప్రతి ఏడాది ఏప్రిల్లో జాతర నిర్వహణ**

**పట్టించుకోకపోవడంతో శిథిలావస్థలో కళా సంపద**

**తాడ్వాయి,జూలై 31, ప్రభాతవార్త:**

కాకతీయుల కళా సంపద పట్టించుకోకపోవడంతో శిథిలావస్థకు చేరుతున్నాయి. రాజులు నిర్మించిన గుడులు, ఆలయాలు ప్రజలచే పూచింపబడుతున్నాయి. ఈ క్రమంలో ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో శిథిలావస్థకు చేరుతున్నాయి. ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం, బంజర ఎల్లాపూరం సమీప గుట్టపై నర్సింహస్వామి, హనుమాన్ విగ్రహాలు వెలశాయి. ఈ విగ్రహాలు చూసిన వారు కాకతీయులు నిర్మించిన విగ్రహాలేనని అంటున్నారు. కాకతీయ రాజులు ఓరుగల్లును పరిపాలించే సమయంలో గుట్టలపై ఆలయాలు నిర్మించి పూచించే వారని ఈ దృశ్యాలను బట్టి తెలుస్తుంది. ఈ ఆలయాలు 12 మరియు 13వ శతాబ్ద కాలంలో నిర్మించి ఉంటారని చెబుతున్నారు. ప్రతి ఏడాది ఏప్రిల్లో జాతర నిర్వహిస్తుంటారు. నర్సింహతోగు పై భాగాన గుట్టపై నర్సింహస్వామి ఎదురుగా ఉన్న గుట్టపై హనుమాన్ విగ్రహం కనిపిస్తున్నాయి. ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో కాకతీయ రాజులు నిర్మించిన ఆలయాలు శిథిలావస్థకు చేరుతున్నాయి. పురావస్థుశాఖ అధికారులు పరిశీలిస్తే గుట్టపై ఉన్న కళా సంపద వెలుగులోకి వస్తుంది. ఎంతో అద్భుతమైన ఈ కళా సంపద శక్తివంతమైన రాళ్లతో నిర్మితమైంది. రెండేళ్ల కాలంగా ఈ గుట్ట నిర్మాణాన్ని పట్టించుకోవడంలేదని ఆరోపణలు వస్తున్నాయి. బంజర ఎల్లాపూర్ చుట్టు పక్కల గ్రామాలే కాకుండా ఖమ్మం జిల్లా నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు హారవుతుంటారు. ఇప్పటికైనా పురావస్థు శాఖ అధికారులు కానీ, ఎండోమెంట్ శాఖ అధికారులు కానీ బంజర ఎల్లాపూర్ సవమీపంలో ఉన్న గుట్టను పరిశీలించి కాకతతీయుల కళా సందపను కాపాడాలని కోరుతున్నారు.







## పాము కాటుతో వ్యక్తి మృతి

**ఏటూర్నాగారం, జూలై 31, ప్రభాతవార్త:**

మండలంలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన పూజారి సమ్మయ్య తండ్రి స్వామి (62) ఆదివారం పాముకాటు వేయడంతో మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే రామన్నగూడెం గ్రామానికి చెందిన పల్లా వెంకటేశ్వర్లు మరియు పూజారి సమ్మయ్యలు ఆదివారం ఉదయం సమీప అడవిలోకి వెళ్లి చెట్టు పొరకలు నరుకుతుండగా అకస్మాత్తుగా విషపూరిత నాగుపాము సమ్మయ్యను కాటువేయడం జరిగిందని, వెంటనే పల్లా వెంకటేశ్వర్లు సమీప గ్రామ ప్రజలకు విషయం తెలియజేయగా సమ్మయ్యను ఏటూర్నాగారంలోని సామాజిక వైద్యశాలకు తరలించడం జరిగింది. పరీక్షించిన వైద్యులు సమ్మయ్య అప్పటికే మృతి చెందాడని తెలిపినట్లు తెలిపారు. వైద్యులు మృత దేహానికి పోస్టు మార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగింది. మృతునికి బార్య, ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నారు. సమాజిక వైద్యశాలలో సమ్మయ్య మృతదేహాన్ని రామన్నగూడెం గ్రామ రైతు కో ఆర్డినేటర్ అల్లి శ్రీనివాస్, ఎగ్గడి కోటయ్య, పల్లా రఘులు సందర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.



# మల్లన్న సన్నిధిలో ఉద్యమకారులకు ఘన సన్మానం

### -- పోస్టర్‌ను ఆవిష్కరించిన ఐలయ్య యాదవ్

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలంలో పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద పుణ్యక్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి దేవస్థానంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఓదెల మండల అధ్యక్షులు భోగే సురేష్ ఆధ్వర్యంలో ఆగస్టు 14న జరిగే తెలంగాణ ఉద్యమకారులను ఘన సన్మాన కార్యక్రమానికి, పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తెలంగాణ ఉద్యమకారుడు, పెద్దపల్లి మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ ఐలయ్య యాదవ్ హాజరై పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం బోర్డ్‌ని వెంటనే ఏర్పాటు చేయాలని, ఉద్యమకారుల పిల్లలకు ఉచిత చదువు అందించాలని, జార్కండ్ ప్రభుత్వం ఉద్యమకారుల కోసం ఇంప్లిమేంటేషన్ కార్యక్రమాలు చేశారని, అదే విధంగా తెలంగాణలో కూడా ఉండాలని, ఉద్యమకారులకు పెన్షన్, వడ్డీ లేని రుణాలు, ఉచిత బస్‌పాస్, ఆరోగ్య కార్డులు, సంక్షేమ పథకాలలో 20 శాతం వాటా కేటాయించాలని, ఉద్యమకారులను స్వాతంత్ర్య సమరయోధులుగా గుర్తించాలని, ప్రతి ఉద్యమకారునికి 10 లక్షలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. రానున్న రోజుల్లో పెద్దపల్లి జిల్లాలోని అన్ని మండలాలకు అధ్యక్షులను నియమిస్తామని తెలిపారు. ఆగస్టు 14న ఆదివారం మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే తెలంగాణ ఉద్యమకారులకు ఘన సన్మానం కార్యక్రమానికి ఉద్యమకారులు అందరూ తమ పేర్లను నమోదు చేసుకొని హైదరాబాద్‌కు తరలి రావాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు సింగిరి సంపత్, కాయత్మ్ రమేష్, తోట్ల రాములు, గట్టు రాము, నాగుల మల్యాల, బ్రహ్మయ్య, మొగిలి ఓదెలు, చిక్కుడు రాజేశం, మెద్ది తిరుపతి, నెల్లి శేఖర్, కృష్ణ, తతా ఐలయ్య, మొగిళి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## ప్రధాని నరేంద్ర మోదీ సమ్మక్క - సారలమ్మల గూర్చి మాట్లాడడం సంతోషకరం

### -- బిజెపి జిల్లా ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్

జమ్మికుంట, ప్రభాత వార్త:

తెలంగాణలోని సమ్మక్క - సారలమ్మల గురించి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడడం చాలా సంతోషకరమని బిజెపి జిల్లా ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నెలకు ఒకసారి పేద ప్రజలకు, క్షేత్రస్థాయి ప్రజలకు ప్రభుత్వ సమాచారాన్ని చేరవేసేందుకు మన్ కీ బాత్ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. నరేంద్ర మోదీ మాట్లాడుతూ... సంస్కృతి సంప్రదాయాలు, ఆరోగ్య వార్తలతో పాటు, నిరుద్యోగ సమస్యలతో పాటు ప్రత్యేకంగా తెలంగాణలో సమ్మక్క - సారక్కల గూర్చి మాట్లాడడం చాలా సంతోషంగా ఉందన్నారు. మన్‌కీ బాత్ కార్యక్రమం జమ్మికుంట పట్టణంలోని 176 బూత్‌లో, బూత్ అధ్యక్షులు కొండపర్తి ప్రవీణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబిసి మోర్చా కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ బూత్‌లోని కార్యకర్తలు కొండపల్లి ప్రవీణ్, పచ్చిమట్ల మోహన్, దండవీణ మధు, తరిగొప్పుల రవి, ఎండి. సలీం, సుధాకర్, ప్రజలు పాల్గొన్నారు.



## విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### - డిటిఎఫ్ జోనల్ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు రవి శంకర్‌రెడ్డి

వేములవాడ, ప్రభాతవార్త :

విద్యారంగ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రవిశంకర్‌రెడ్డి అన్నారు. వేములవాడ ప్రభుత్వ ఉన్నత పాటశాలలో డిటిఎఫ్ జోనల్ సమావేశం ఆదివారం అధ్యక్షులు శ్రీహరి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు ఎం రవిశంకర్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కోహెడ చంద్రమౌళి, మాజీ ప్రధాన కార్యదర్శి జిల్లా దేవేందర్, రాష్ట్ర కౌన్సిలర్ బూర సదానందం, చక్రపాణి, అరుంధతి మరియు సలావుద్దీన్, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు రఘు శంకర్‌రెడ్డి మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాల నుండి బదిలీలు గానీ ప్రమోషన్లు గానీ ఇవ్వక పోవడం అనేది ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. పాఠశాలలో కావాల్సిన మౌళిక వసతులను ఖాళీలను నూతన రిక్రూట్‌మెంట్ ద్వారా నియమించకపోవడం నిరుద్యోగులు ఏళ్లతరబడి ఎదురుచూసి విసుగు చెందారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకపోతే ప్రజలతో కలుపుకొని ప్రజా ఉద్యమం చేపట్టి ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకుంటామన్నారు. డిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కోహెడ చంద్రమౌళి మాట్లాడుతూ 317 జీవో స్పౌస్ ట్రాన్స్‌ఫర్ విషయంలో ఇంకా నిర్ణయం తీసుకోకపోవడం శోచనీయం అని, ఎఫ్ఎల్ఎన్ మరియు తొలిమెట్టు ఉపాధ్యాయ ట్రెనింగ్‌లో సరైన సౌకర్యాలు కల్పించాలని కోరారు.



## ముగిసిన క్రికెట్ టోర్నమెంట్..

### విజేతలకు బహుమతుల పంపిణీ చేసిన పొన్నం ప్రభాకర్

తంగళపల్లి, ప్రభాతవార్త :

గత కొన్ని రోజుల క్రితం తంగళపల్లి మండలం రాజీవ్‌నగర్ పిల్లలు ప్రమాదవశాత్తూ మానేరు వాగులో పడి మరణించగా వారి స్మారకార్థం రాజీవ్‌నగర్‌లో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ముగిసింది. వేములవాడ చింటు 11 జట్టు విన్నర్‌గా నిలువగా, రాజీవ్‌నగర్ జట్టు రన్నర్‌గా నిలిచింది. విన్నర్ జట్టుకు 20 వేల రూపాయలు, రన్నర్ జట్టుకు 10 వేల రూపాయలను మాజీ ఎంపీ, మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ పొన్నం ప్రభాకర్ అందించగా, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల సత్యనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సూర దేవరాజ్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు చుక్క శేఖర్, తంగళపల్లి మండల ప్రచార కార్యదర్శి గడ్డం మధుకర్(చోటు), గంగాధర్, మహిపాల్ పాల్గొన్నారు.





## ఆడబిడ్డ వివాహానికి సర్పంచ్ ఆర్థిక సహాయం

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం రెడ్డిపల్లి పంచాయితీ పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన అసం సదయ్య కుమార్తె వివాహం ఆదివారం జరగగా గ్రామ సర్పంచ్ పోతుల నర్సయ్య హాజరై 5116 రూపాయల ఆర్థిక సహాయం అందించి ఉదారతను చాటుకున్నారు. ఆయన వెంట ఎంపిటిసి లక్ష్మి భూమయ్య, ఉప సర్పంచ్ మాడ విజేందర్ రెడ్డి, వార్డు సభ్యులు ఉగ్గి మమత సమ్మయ్య, చింతల రాజయ్య, మాడ రవీందర్ రెడ్డిలతో పాటు కనకయ్య, సంపత్, రాజు తదితరులు పాల్గొన్నారు.



## మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన మండల బిజెపి నాయకులు

శంకరపట్నం, ప్రభాత వార్త:

దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మన్ కీ బాత్ ప్రోగ్రాం ఆదివారం శంకరపట్నం మండలం కొత్తగట్టు గ్రామంలో బిజెపి నాయకులు తిలకించారు. బూత్ 85 కొత్తగట్టు బూత్ అధ్యక్షులు కోరం ఆదిరెడ్డి ఆధ్వర్యంలో మండల నాయకులు టివిల్లో చూసి ఆనందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు ఉమ్మెంతల ఇంద్రసేనా రెడ్డి, మండల ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, సీనియర్ నాయకులు మాడుగుల వెంకట్ రెడ్డి, మడ్డి సంతోష్ గౌడ్, బిజెవైఎం మండల ప్రధాన కార్యదర్శి నూనె కొండల్ రెడ్డి, తీగల రాజు గౌడ్, తాడిచర్ల అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

తంగళపల్లి, ప్రభాతవార్త :

తంగళపల్లి మండలం బస్వాపూర్ గ్రామంలో లబ్ధిదారులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను గ్రామ సర్పంచ్ గొడిసెల నీరజ ఎల్లయ్య, టిఆర్ఎస్ మాజీ ఎంపీటీసీ గ్రామశాఖ అధ్యక్షులు కర్నే బాలయ్య ఆదివారం పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన పబ్బతి లక్ష్మి 30 వేలు, వెలిచాల అమృతకు 30 వేలు మంజూరు కాగా అట్టి చెక్కులను లబ్ధిదారులకు అందించారు. అదేవిధంగా గ్రామానికి చెందిన పొన్నం వాణి, పాతూరు చంద్రకళ, బిజెపి నాయకుడు పొన్నం శ్రీనివాస్‌గౌడ్ కుమార్తె వివాహం జరిగినందున కళ్యాణలక్ష్మి చెక్కులు మంజూరు కాగా వారికి కళ్యాలక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటిఆర్‌లకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పూర్వాని కనకలక్ష్మి లక్ష్మారెడ్డి, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు గొడిసెల శోభన్, గొడిసెల తిరుపతి, గుడిసెల దేవయ్య, జక్కుల హరీష్, మోతె బాలయ్య పాల్గొన్నారు.



ఆదిలాబాద్ వార్త



# కబ్జా చేసేయ్.. బోర్డ్ పాతేయ్..!



* ప్రభుత్వ స్థలాల ఆక్రమణకు యత్నాలు..
* పట్టించుకోని అధికారులు...

ఆదిలాబాద్, ప్రభాతవార్త

ప్రభుత్వ భూములు కూడా కబ్జాకు గురవుతున్నా పట్టించుకునే నాధుడే లేడు...ప్రభుత్వ భూములకు కంచె వేసిన అధికార యంత్రం ముందుకు రావడం లేదు. ప్రభుత్వ స్థలాలు ఆక్రమణ రోజు రోజుకు ఎక్కువై పోతుంది. అడిగే నాధుడే లేకపోవడంతో దొరికిందా జాగా ..వేస్తె పాగా అన్నట్లు అక్రమణదారులు వ్యవహరిస్తున్నారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని సర్వే నెం.72లో 400 ఎకరాలకు పైగా ఈ సర్వే నెంబర్‌లో ఉంటుంది.ఇందులో 30 ఎకరాలు గతంలో అగ్రికల్చర్ యూనివర్సిటీ కోసం ప్రభుత్వం కేటాయించడం జరిగింది. ప్రభుత్వ భూమి లాక్కోవడానికి సన్నాహాలు జరుపుతున్నారు. ఇది ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని న్యూ హౌసింగ్ బోర్డు కాలనీకి అనుకొని అగ్రజా టౌన్‌షిప్. పక్కనే రెండు ఎకరాల భూమి గతంలో అగ్రికల్చర్ యూనివర్సిటీకి ఇచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పటికి కూడా ఆ భూమి అగ్రికల్చర్ యూనివర్సిటీ కోసం గవర్నమెంట్ పరిధిలోని ఉంది. మొత్తం 72లోని భూమిని ఇచ్చినప్పటికీ ఆ భూమి నుంచి దగ్గర్లోనే అందులో మధ్యలో ఇండ్లు ఉండడంతో మరికొంత రెండు ఎకరాల పాటు ఒక పక్కన ఉన్నది. చూసి చుట్టు ఇండ్లు ఉండడంతో అక్కడ ఎవరికి అనుమానం కలగదని గ్రహించిన భూ కబ్జాదారులు ఎవరికి తెలియకుండా రాత్రికి రాత్రే కంచెను వేశారు. ఆభూమిని ఆక్రమించుకోవడానికి చూస్తున్నారు. ఈ కబ్జాలో అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు కూడా ఉన్నట్టు సమాచారం.జిల్లా కేంద్రంలో ఉండి కూడా జిల్లా అధికార యంత్రంగా పట్టించుకోకపోవడంపై వెనకాల ఏదైనా అంతరార్ధం ఉందేమో...ప్రభుత్వ భూములలో కంచెవేసి పది రోజులు గడుస్తున్నా అధికారులు పట్టించుకోక పోవడం గమనార్హం. ఇందులో అధికారులు హస్తం ఉన్నట్టు కూడా భావిస్తున్నారు. కొంత మంది ఎందుకంటే ప్రభుత్వ భూములలో కంచెను వేసిన పట్టించుకోక పోవడంపై విమర్శలకు దారితీస్తోంది. ఈ ప్రభుత్వ భూమికి కంచెను వేయడానికి సిమెంట్ పోల్స్, వైర్‌ను అర్ధరాత్రి అందరు పడుకున్న తర్వాత కంచెను నిర్మించారు. ప్రొద్దున చూసే కంచె వేస్తుంది. ప్రభుత్వమే అయితే రాత్రి సమయంలో కాకుండా వెళ్తున్నారు. ఉదయం లేదా మధ్యాహ్నం సమయంలో వేసేవారు కానీ రాత్రి వేయడంతో అది భూ కబ్జాదారులు లాక్కోవడానికి కంచెను వేసినట్టు కనిసిస్తుంది.స్థానికులు ఇలా అంటున్నారు. ప్రభుత్వ భూములను లాక్కోవడానికి చూస్తున్న వారు పాపం ఏమి తెలని భూములు కూడా లాక్కొనే అవకాశాలు ఉన్నాయని ఇలా చేసిన వాళ్లని చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ భూములను లాక్కోవడానికి చూస్తున్న వారిని పట్టుకొని ప్రభుత్వ భూమిని లాక్కోకుండా చూడాల్సిన బాధ్యత ప్రతినిధులపై అధికారులపై ఉంది మరి. అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకుంటారో లేదో మరి వేచి చూడాల్సిందే.







## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం గోడ పత్రిక ఆవిష్కరణ

ముధోల్,ప్రభాతవార్త

తానూర్ మండలంలోని భోసి గ్రామ సర్పంచ్ అద్యక్షతన తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం నిర్మల్ జిల్లా అధ్యక్షుడు డా.ముష్కం రామకృష్ణగౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆగస్టు 14న ఉద్యమకారులకు నిర్వహించే సన్మాన కార్యక్రమం విజయవంతం చేయాలని పోస్టర్లు ఆవిష్కరించారు. ముధోల్ నియోజకవర్గంలో మొదటి నిరాహార దీక్ష చేసిన రాఘవులును సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ శివరాత్రి ఆనంద్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కవులు, కళాకారుల యొక్క పాత్ర ఎనలేనిదని వారిని అన్ని విధాలుగా ఆదుకోవాలన్నారు. విడిసి చైర్మన్ ఉత్తమ్ బాలేరావు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో తన, ధన, మన పూర్వకంగా ఎంతో శ్రమకోర్చి గ్రామ గ్రామాన తిరుగుతూ గ్రామ కమిటిల ఏర్పాటు చేసి తెలంగాణ ఉద్యమంలోనూ ప్రజలు పాల్గొనేలా చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఔసలి కిష్టయ్య గౌడ్, శికరప్ప, చాదల భోజన్న, గంగుల చిన్నన్న, ధోని శ్రీను యాదవ్, బాయిచిన్న నర్సయ్య, మంగలి సాయన్న, మార్గొండ మాధవన, కన్నొల జగన్, చాకలి ప్రసాద్, గ్రామస్థులు పాల్గొన్నారు.



వెంకటేష్ కాళ్లపై నుండి వెళ్తున్న పోలీసు వెహికల్

## బీజేవైఎం నేతపైకి పోలీసు వెహికల్

● కాలుపై నుండి వెళ్లడంతో తీవ్రగాయాలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి,ప్రభాతవార్త

ఆదిలాబాద్ ఎంపి సోయం బాపురావు బాసర ట్రిపుల్ఐటీకి వెళ్తున్న క్రమంలో ఆదివారం మండలంలోని మన్మథ్ వద్ద పోలీసులు అరెస్టు చేశారు. ఈ క్రమంలో బీజేపి, బీజేవైఎం కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఆయన అరెస్టును అడ్డుకున్నారు. అయితే బీజేవైఎం రాష్ట్ర స్టడీ సర్క్ క న్వీనర్ కమ్మరి వెంకటేష్ కింద పడగా.. పోలీసులు దౌర్జన్యం ప్రదర్శించారు. కింద పడిన అతని రెండు కాళ్లపై నుండి పోలీసు వెహికల్ టైరును తీసుకెళ్లగా తీవ్రగాయాలయ్యాయి. అరుపులు వేసినప్పటికి పోలీసులు వినవపించుకోకుండా వాహనాన్ని తీసుకెళ్లారు. దీనిపై బీజేపి, బీజేవైఎం శ్రేణులు పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్త చేశారు. ఆ తర్వాత వెంకటేష్‌ను నిర్మల్‌లోని ఓ ప్రైవేటుకు తరలించి చికిత్సలు అందించారు.

## శాంతి భద్రతల పరిరక్షణకే
# కమ్యూనిటి కాంటాక్ట్ సెర్చ్

లక్ష్మణచందా, ప్రభాతవార్త

గ్రామాలలో శాంతి భద్రతల పరిరక్షణకే కమ్యూనిటి కాంటాక్ట్ కార్యక్రమం చేపట్టినట్లు నిర్మల్ డిఎస్పి ఎల్.జీవన్ రెడ్డి అన్నారు. ఆదివారం కమ్యూనిటి కాంటాక్ట్ కార్యక్రమం మండలంలోని పొట్టపెల్లి కె గ్రామంలో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలో సరైన దృవపత్రాలు లేని 104 ద్విచక్ర వాహనాలను 01 ఆటో, 01 కారు సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతీ వామనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనాలకు సంబంధించిన అన్ని దృవపత్రాలను కలిగి ఉండాలని, మైనర్లకు బైకులు ఇవ్వద్దని, యువత మద్యానికి బానిసక కాకూడదని, గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని వీడీసి సభ్యులకు సూచించారు. సీసీ కెమెరాల సహాయంతో నేరాలు జరిగితే నేరస్థులను సులువుగా గుర్తుపట్టవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ హైమవతి, సోన్ సీఐ రాంనరసింహరెడ్డి, ఎస్ఐలు రాహుల్ గైక్వాడ్, అశోక్, రవీందర్, పాకాల గీత, పోలీస్ సిబ్బంది, గ్రామ వీడిసి సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.



పట్టుబడ్డ వాహనాలను పరిశీలిస్తున్న డీఎస్పి జీవన్‌రెడ్డి



అవగాహన కల్పిస్తున్న డీఎస్పీ జీవన్‌రెడ్డి

# ట్రిపుల్ ఐటీ విద్యార్థుల బాధలు తెలుసుకోవద్దా..!

**✷ ఎంపీ సోయం బాపురావు అక్రమ అరెస్టును ఖండిస్తున్నాం ✷ బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగాధర్**





మాట్లాడుతున్న బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగాధర్, అరెస్టైన కార్యకర్తలు

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త**

బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థులతో సీఎం కేసిఆర్ సార్కారు ప్రాణాళతో చెలగాటం ఆడుతుందని, వారి బాధలను తెలసుకోవద్దా.. ? అని బీజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి గంగాధర్ అన్నారు. శనివారం భైంసాలో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఆదిలాబాద్ ఎంపి సోయం బాపురావును అక్రమంగా అరెస్టు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థుళ సమస్యలు తెలుసుకునే హక్కు ఎంపికి ఉందన్నారు. అక్రమ అరెస్టులతో పోరాటాలు ఆపలేరన్నారు. ఫుడ్ పాయిజన్‌కు కారణమైన మెస్‌లను రదుదన చేసి కొత్త మెస్‌లను నియమించాలని విద్యార్థులు భోజనం చేయకుండా నిరాహార దీక్ష చేస్తుత్నారని, వారిపై సర్కారు చిన్న చూపు చూస్తుందన్నారు. ఇక్కడి విద్యార్థుల సమస్యలు తెలుసుకునే కేంద్ర ప్రభుత్వానిక విన్నవించేందుకు వస్తుంటే ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తుందన్నారు. ట్రిపుల్‌ఐటీలో సమస్యలు పరిష్కరింకుండా నిర్వీర్యంచేసే కుట్ర జరుగుతుందని ఆరోపించారు. లోకేశ్వరం మండలం మన్మథ్ వద్ద ఎంపి సోయం బాపురావును పోలీసులు అరెస్టు చేస్తున్న క్రమంలో బీజేవైఎం రాష్ట్ర సర్కిల్ కన్వీనర్ కుమ్మరి వెంకటేష్‌పై పోలీసులు దౌర్జన్యం ప్రదర్శించారని గంగాధర్ పేర్కొన్నారు. అక్రమ అరెస్టులను నిరసిస్తూ ఆందోళన చేస్తున్న క్రమంలో వెంకటేష్ కాలుపై నుండి పోలీసులు తమ వాహనాన్ని తీసుకెళ్లడం, ఆయనకు తీవ్ర గాయాలయ్యాయని తెలిపారు. పోలీసుల తీరు సరికాదని, దీనిని తమ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఇందులో బీజేపి రాష్ట్రప్రతినిధి నగర్ నారాయణ్‌రెడ్డి, ఓం ప్రకాష్ లడ్డా, గోపాల్, సార్డా, తాలోడ్ శ్రీనివాస్, కారిగిరి భూషన్, గౌతం పింగ్లే, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## కుభీర్‌లో బీజేపి కార్యకర్తల అరెస్టు..

**కుభీర్,ప్రభాతవార్త**

కుభీర్ మండల కేంద్రంలోని ఆదివారం బాసర ట్రిపుల్‌ఐటిలో విద్యార్థుల సమస్యలను తెలుసుకోవడానికి ఎంపీ సోయం బాపురావు వస్తున్న సందర్భంలో బీజేపి కుభీర్ మండల కార్యకర్తలు బాసరకు బయల్దేరగా ఈ క్రమంలో కుభీర్ పోలీసులు భారతీయ జనతాపార్టీ కార్యకర్తలు అక్రమంగా అరెస్టు చేసి ట్రిపుల్‌ఐటీకి వెళ్లకుండా అడ్డుకున్నారు. అరెస్టైన వారిలో మండల అధ్యక్షుడు రాథోడ్ సుదాం, గాసుల లింబాద్రి,ఏశాల దత్తాద్రి, గోరెకర్ సంతోష్,రాంబోల్ శేఖర్, శంకర్, గోరెకర్ దత్తాత్రి, తదితరులు ఉన్నారు.

# నిర్మల్ వార్త

## నిజాం పాలనలా.. కేసిఆర్ పాలన

**- బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మోహన్‌రావు పేటల్**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త**

తెలంగాణ సీఎం కేసిఆర్ సర్కారు పాలన ఆనాటి నిజాం పాలనను తలపిస్తుందని బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మోహన్‌రావు పటేల్ ఆరోపించారు. శనివారం ఆయన తన నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ ఆదిలాబాద్ ఎంపి సోయం బాపురావు బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థుల సమస్యలు తెలుసుకునేందుకు వస్తుంటే పోలీసులు అరెస్టు చేయడం సరికాదన్నారు. ఒక ప్రజాప్రతినిధిగా సమస్యలు తెలుసుకునే హక్కు ఎంపికి లేదా.. ? అని సర్కారును ప్రశ్నించారు. ట్రిపుల్‌ఐటీ విద్యార్థుల పోరాటం తెలంగాణ ఉద్యమాన్ని తలిపస్తుంటే.. సర్కారు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందనిన్నారు. వారి బాధలు తీరే వరకు బీజేపి నిరంతరం పోరాటం చేస్తామని, ఇక్కడి జిల్లా మంత్రి, ఎమ్మెల్యేలు కనీసం వారి సమస్యలు తెలుసుకోకపోవడం బాధకరమన్నారు. రానున్న రోజుల్లో తగిన గుణపాఠం చెబుతామని చెప్పారు.




మాట్లాడుతున్న మోహన్‌రావు పటేల్

# వీఆర్ఏల వినూత్న నిరసనలు

**కుభీర్, ప్రభాతవార్త**

ఆదివారం కుభీర్ మండలంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో వీఆర్ఏలు తమ సమస్యలు పరిష్కరించాలని అర్ధనగ్నంగా ప్రదర్శనతో రాష్ట్ర జేఏసి పిలుపు మేరకు 7వ రోజు నిరసన తెలిపారు. అనంతరం కుభీర్ మండల వీఆర్ఏల అధ్యక్షుడు తాహెర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పే స్కేల్ జీవో విడుదల చేయడంతో పాటు 55 సంవత్సరాల పైబడిన వీఆర్ఏల వారసుకులకు ఉద్యోగ అవకాశం కల్పించాలని, అదే విధంగా అర్హత కలిగిన వీఆర్ఏలకు ప్రమోషన్‌లు ఇవ్వాలని కోరారు. వీఆర్ఏల సమస్యలపై నిర్లక్ష్యం తగదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాక్షులు నర్సయ్య, ఖలీల్, వీఆర్ఏలు పాల్గొన్నారు.

**ముధోల్,ప్రభాతవార్త**

ముధోల్ మండల కేంద్రంలో వీఆర్ఏల సంఘం సభ్యులు తమ నిరవధిక సమ్మెలో భాగంగా 7వ రోజు ఆదివారం వినూత్న నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మండలంలోని తహసీల్దార్ కార్యాల ఆవరణలో వీఆర్ఏలు తమ పిల్లలను సమ్మెలో భాగస్వాములు చేశారు. పిల్లల ద్వారా ప్లకార్డులు ప్రదరిస్తూ కేసిఆర్ తాత మా నాన్నకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని పేర్కొన్నారు.

ఇందులో వీఆర్ఏల సంఘం అధ్యక్షుడు వరగంటి రాము, ఉపాధ్యాక్షుడు గంగాధర్, సాయినాథ్, ఎమ్మడి సాయన్న, వివిధ గ్రామాలకు చెందిన వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.





అర్ధనగ్న ప్రదర్శనతో వీఆర్ఏల నిరసన, ప్లాకార్డులతో నిరసన తెలుపుతున్న వీఆర్ఏలు

## బీసి హాస్టళ్లలో సమస్యలు పరిష్కరించాలి

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త**

బీసి విద్యార్థులపై ప్రభుత్వం సవతి తల్లి ప్రమే ప్రదర్శిస్తుందని జిల్లా బీజేపి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎంబడి చంద్రశేఖర్ ఆరోపించారు. బీసి హాస్టళ్ల సందర్భనలో భాగంగా ఆదివారం స్థానిక బీసి బాలికల హాస్టల్‌ను సందర్శించారు. హాస్టళ్లలోని సమస్యలను, సౌకర్యాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. బీసి హాస్టళ్లలో తాగునీటి కోసం వాటర్ ఫిల్టర్లు ఏర్పాటు చేయడం లేదని, ప్రస్తుతం అందిస్తున్న త్రాగునీరు. సురక్షితం కాదని అన్నారు. కేవలం రెండు మరుగుదొడ్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయని, దీంతో విద్యార్థినీలు ఈ సమస్యలు ఎందుర్కొంటున్నారని అన్నారు. బీసి హాస్టళ్లలో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని అంటున్నప్పటికి ప్రస్తుతం ఆ హాస్టళ్ల పరిస్థితి దయనీయంగా మారిందని పేర్కొన్నారు. ప్రభుత్వం బీసిల సంక్షేమం పట్ల నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తుందని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా జిల్లాలోని అన్ని బీసి హాస్టళ్లలో తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యంతో పాటు అవసరమైన మేరకు మౌళిక వతసులు కల్పించాలని డిమాండ్ చేశారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంబడి చంద్రశేఖర్

## ఓపెన్ టెన్త్, ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

**తిర్యాని,ప్రభాతవార్త**

ఓపేన్ టెన్త్,ఇంటర్ ప్రవేశాలకు 2022ఖ'-23 విద్యాసంత్సరానికి గాను ధరఖాస్తులను స్వీకరించడం జరుగుతందని తిర్యాని ఓపేన్ టెన్త్,ఇంటర్ అధ్యాయన కేంద్రం కోఆర్డినేటర్ సెద్మకి రాము,అసిస్టెంట్ కోఆర్డినేటర్ పి సాంబశివరావులు తెలిపారు.ఎటువంటి అపరాధ రుసుము లేకుండా ఓపేన్ టెన్త్,ఇంటంర్ ప్రవేశాలకు ఆగస్టు 14వ తేది చివరిగడువు అన్నారు.అలాగే అపరాధ రుసుముతో ఆగస్టు 15 నుండి 31వ తేది వరకు ప్రవేశం పొందవచ్చువన్నారు.అభ్యర్థులకు ఏమైనా సందేహాలు ఉంటే 9440033262,9440720514 నంబర్లకు ఫోన్ చేసి సంప్రందించాలని వారు కోరారు.

# అడవికే అందాలు ఈ జలపాతాలు..

☆ పర్యాటకులతో సందడి సందడిగా జలపాతాలు







**తిర్యాని,ప్రభాతవార్త**

ప్రకృతి రమణీయతకు అందమైన అడవులకు అద్దంపట్టే కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో వెలసిన జలపాతాలు ఎన్నో ఉన్నాయి.దట్టమైన అరణ్యాల మధ్య కొండకోయల్లో వెలసిన అందాలు ఆహ్లాదాన్ని పంచుతున్నాయి.ప్రకృతి ప్రేమికుల హృదయాలను కొల్లగొడుతున్నాయి.ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఎన్నో జలపాతాలు గుర్తింపు పొంది పర్యాటకులను ఆకర్షిస్తుండగా కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని మారుమూల మండలమైన తిర్యాని మండలంలోని అడవిప్రాంతాల్లో గల జలపాతాలు అందాల సోయగాలు చూపరులను అట్టే ఆకట్టుకుని వారి హృదయాలను ఆహ్లాదపరిచే జలపాతాలే తిర్యాని మండలంలోని గుండాల,చింతలమాదర,ఉల్లిపిట్ట జలపాతాలు. గుండాలకు సమీపంలో గల దట్టమైన అటవిప్రాంతంలో ఉన్న గుండాల జలపాతం చూపరులను చూడముచ్చటగా ఆకట్టుకుంటుంది. పక్షుల కిలకిల రాగాల మధ్య ఎతైన కొండల పై నుండి దాదాపు 60అడుగుల ఎత్తునుండి జాలువారే గుండాల జలపాతం పర్యాటకులను ఎంతగానో ఆకర్షిస్తుంది.ఈ జలపాతానికి వెళ్ళాలంటే రోంపల్లి వరకు వాహనాలపై వెళ్లి అక్కడ నుండి సూమారు 8 కిలోమీటర్లు కాలినడకన వెళ్ళాల్సి ఉంటుంది.అలాకాకుండా మంగి ముల్కలమంద నుండి ద్విచక్రవాహనాల ద్వారా కూడా వెళ్ళవచ్చు.కాని వరసగా వర్షాలు కురిస్తే ఇక్కడి నుండి కూడా కాలినడకనే వెళ్ళాల్సి ఉంటుంది.అలాగే దండేపల్లి ఊట్ల నుండి కూడా ఈ జలపాతం వద్దకు చేరుకోవచ్చు.ఇక చింతలమాదర జలపాతం ఇటీవల చాల ప్రాచుర్యం పోందడంతో ఈ జలపాతం నిత్యం పర్యాటకులతో కళకళలాడుతుంది.దట్టమైన చింతమాదర అడవిప్రాంతంలో ఉన్న ఈ జలపాతం కొండపైనుండి జాలువారుతూ పర్యాటకుల మనస్సు లను కొల్లగొడుతుంది.తిర్యాని మండల కేంద్రం నుండి దాదాపు 18 కిలోమీటర్లు ప్రయాణించి చింతమాదర చేరుకుని అక్కడనుండి అడవిప్రాంతంలోకి 4 కిలోమీటర్ల దూరం వెళ్తే ఈ జలపాతాన్ని చేరుకోవచ్చు.తిర్యాని మండల ప్రజలే కాకుండా ఆసిఫాబాద్, జనూర్,లింగపూర్, రెబ్బెన,తాండూర్, మంచిర్యాల,బెల్లంపల్లి,తదిర మండలాల ప్రజలే కాకుండా మహరాష్ట్ర,కరీంనగర్,ా ఎద్దపల్లి,తదితర జిల్లాల నుండి కూడా ఈ జలపాతం సందర్శనకు పర్యాటకులు వస్తారు.అలాగే ఉల్లిపిట్ట అటవీప్రాంతం లో ఉన్న ఉల్లిపిట్ట జలపాతం సందర్శకులను ఎంతగానో ఆకట్టుకుంటుంది.ఖైరిగూడ ఓపేన్ కాస్టు ప్రాజుక్టునుండి ఉల్లిపిట్ట గ్రామానికి వెళ్ళే మార్గంలో ఉల్లిపిట్ట సమీపంలో ఎడమవైపు 2కిలోమీటర్ల దూరం వెళ్తే ఈ జలపాతం వస్తుంది.చింతల మాదర జలపాతం సందర్శనకు వచ్చే వారందరూ దాదాపు ఈ జలపాతం సందర్శనకు వస్తుండడంతో ఈ జలపాతం కూడా నిత్యం పర్యాటకులతో కళకళలాడుతుంది.గుండాల,చింతలమాదర,ఉల్లిపిట్ట జలపాతాలు మారుమూల మండలమైన తిర్యాని మండలంలోని అడవిప్రాంతంలో ఉండడంవల్ల తిర్యాని మండలం జలపాతాలకు నిలయంగా మారిందని పలువురు వాఖ్యానిస్తుంటారు.జులై నుండి అక్టోబర్,నవంబర్ వరకు పర్యాటకుల తాకిడి ఈ జలపాతాలకు ఎక్కువగా ఉంటుంది.ఇది ఇలా ఉండగా పకృతి అందాలను ఆస్వాదించడానికి వచ్చే పర్యాటకులు ఈ జలపాతాల వద్ద అత్యంత జాగ్రత్తగా వ్యవహరించి తమ విహర యాత్రను ఆహ్లాదకరంగా ముగించుకుని సంతోషంగా ఇంటికి చేరుకోవాలని పోలీసులు,అధికారులు,ఆయా జలపాతాల కమీటీ సభ్యులు కోరుతున్నారు.జలపాతాల వద్ద మద్యపానం నిషేధించారు.అలాగే జలపాతంలో దిగి ఈతకొట్టడం,సెల్ఫీ పోటోలు దిగరాదని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు.గతంలో గుండాల జలపాతంలో ఒక్కరు,చింతలమాదర జలపాతంలో ముగ్గురు యువకులు గల్లంతై మృత్యువాత పడ్డారు.ఈ నేపథ్యంలో ఆయా జలపాతాల వద్ద పోలీసు,అటవి,జలపాతాల కమీటీల ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన రక్షణ ఏర్పాట్లను ఏర్పాటు చేశారు.విహర యాత్రకు వచ్చే పర్యాటకులు రక్షణ సూచనలను పాటించి వారి విహర యాత్రలో ఎలాంటి విషాదం చోటు చేసుకోంకుండా సంతోషంగా ఇంటికి తిరిగి వెళ్ళాలని కోరుతున్నారు.అలాగే యువకులు ఎవరూ కూడా సెల్ఫీ మోజులో పడి జలపాతంలోని నీటిలోపలకి వెళ్ళ వద్దని వారు సూచిస్తున్నారు.ఏదేమైనప్పటికిని ప్రభుత్వం ఈ మూడు జలపాతాలను గుర్తించి వీటి అభివృద్ధికి నిధులు కేటాయించి పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్ది పర్యాటకులకు తగిన సౌకర్యాలను ఏర్పాటు చేయాలని పకృతి ప్రేమికులు కోరుతున్నారు.

# యువత అన్ని రంగాల్లో ముందుండాలి

- డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బోర్కుటే శ్యామ్‌రావు

**కాగజ్‌నగర్,ప్రభాతవార్త**

భారత ప్రజాతంత్ర యువజన సమైఖ్య డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈరోజు పోలీస్ కానిస్టేబుల్ మోడల్ టెస్టు 2022 కాగజ్‌నగర్‌లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ నందు నిర్వహించడం జరిగింది. ఈ మోడల్ టెస్టు ముఖ్య అతిథులుగా స్థానిక కాగజ్‌నగర్‌టౌన్ ఎస్ఐ సాగర్, టీఎస్‌యూటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శాంతికుమారి హాజరైన మోడల్ టెస్టు ప్రశ్నాపత్రాన్ని విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహించే పోటీ పరీక్షలను ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేఉసకోవాలని, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా అందరూ పోటీ పడాలని యువత చెడు దారుల్లో వెళ్లకుండా మంచిదారిలో నడవాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య నిర్వమిస్తున్న మోడల్ టెస్ట్‌ని సద్వినియోగం చేసుకుని మరిన్న పోటీ పరీక్షల్లో పాల్గొనాలని వారు అభ్యర్థులకు సూచించారు.



డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బోర్కుటే శ్యామ్‌రావు మాట్లాడుతూ భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య నిత్యం నిరుద్యోగ సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తు, రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగాల్లో ఖాళీగా ఉన్న పోస్టుల గురించి పోస్టుల నోటిఫికేషన్ వేయడమే కాకుండా, పూర్తిగా ఉద్యోగాలు వచ్చేలా చూస్తామని, మోడల్ టెస్టుకు హాజరైన అభ్యర్థులకు ఈ మోడల్ టెస్టుతో మీ టాలెంట్ ఏమిటో మీకు నిరూపించడం కోసమే నిర్వహించామని అన్నారు. పరీక్ష రాసే సందర్భంలో మీరు చేసుకున్న లోటు పాట్లను గుర్తించి, వచ్చే పోటీ పరీక్షలకు ఎటువంటి లోటుపాట్లు, తప్పులు జరగకుండా చూసుకోవాలన్నారు. డీవైఎఫ్ఐ నిర్వహించిన పోలీస్ కానిస్టేబుల్ మోడల్ టెస్ట్-2022కి ఉపాధ్యాయులుగా రాజ్‌కమలాకార్‌రెడ్డి, టీఏజీఎస్ జిల్లా ఉపాద్యాక్షులు కోట శ్రీనివాస్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు టి. భీమేష్ సహకారం అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యాక్షులు ఆత్మకూరి సతీష్, చాపిడి శివ,రెబ్బెన మండల అధ్యక్షులు చాపిడి పురుషోత్తం, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యాక్షులు చిరంజీవి, డీవైఎఫ్ఐ నాయకులు వెంకటేష్, ఎస్ఎఫ్ఐ నాయకులు అంజి, నితీస్, తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాల వార్త



## కాంగ్రెస్‌లో చేరిన మాజీ సర్పంచ్

**ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త**

కుమ్రం భీం జిల్లా ఆసిఫాబాద్ టీఆర్ఎస్ నాయకురాలు మర్సకోల సరస్వతి కాంగ్రెస్ పార్టీలో చేరారు. శనివారం హైదరాబాద్‌లో టీపిసిసి అధ్యక్షడు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వచ్చే ఎన్నికల్లో ఆసిఫాబాద్ నియోకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషిచేయాలని ఆయన పేర్కొన్నట్లు తెలిసింది. అనంతరం ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో పార్టీ గెలుపునకు కృషిచేస్తాని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.



## ఆకస్మీక తనిఖీ

**దహెగాం,ప్రభాతవార్త**

మండలంలోని పోలీస్టేషన్‌ను ఆదివారం కాగజ్‌నగర్ డిఎస్పి కరుణాకర్ ఆకస్మీక తనిఖీ చేశారు. పోలీస్‌స్టేషన్ లోని సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం హరితహారంలో భాగంగా అక్కడి సిబ్బందితో కలిసి పోలీస్‌స్టేషన్ ఆవరణలో 150 మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సనత్‌కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## రహదారికి తాత్కాలిక మరమ్మతులు

**దహెగాం,ప్రభాతవార్త**

పెద్దవాగు వరదల వల్ల ధ్వంసమై పెసరకుంట రహదారిని ఎమ్మెల్యే కోనేరు కోనప్ప పిలుపు మేరకు రైతు సమన్వయ సమితి మండల అద్యక్షుడు సంతోష్‌గౌడ్ ఆద్వర్యంలో ఆదివారం రోజున రోడ్డుకు మరమ్మతులు చేయించారు. ఈ కార్యక్రమంలో బీబ్రా సర్పంచ్ బండ కృష్ణమూర్తి, టీఆర్ఎస్ నాయకులు పాపయ్య, నాగేష్, మహేష్, సతీష్,శంకర్ స్వామి, రాజేశ్వర్, రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# బాలింతల పాలిట శాపంగా మారిన రహదారులు

★ గిరిజనులకు తప్పని రోడ్ల తిప్పలు ★ తరాలు మారిన తలరాతలు మారవా...!

★ ప్రభుత్వాల పట్టింపు లేని తనమా...! పాకుల నిర్లక్ష్యమా..!



ఎడ్ల బండిలో ఒర్రెదాటుతున్న గర్భిణి (ఫైల్‌ఫోటో)

**కుమ్రం భీం జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త**

ఉమ్మడి పెంచికల్‌పేట్ బెజ్జూర్ మండలాల్లో గిరిజనులకు రహదారుల ఇబ్బందులు తప్పడం లేదు. గత కొద్ది రోజుల క్రితం బెజ్జూర్ మండలంలోని నాగెపల్లి గ్రామానికి చెందిన కొడిపె మల్లుబాయి 108 అంబులెన్స్ వెళ్లలేని పరిస్థితుల్లో రోడ్డుపై ప్రసవించగా నాలుగు రోజులకు పుట్టిన బిడ్డ మృతిచెందిది. అలాగే ఈనె జూలై 27వ తేదీ బుధవారం పెంచికల్‌పేట్ మండలంలోని నందిగామ గ్రామానికి చెందిన తలండి సులోచన అనే నిండు గర్భిణి పురిటినొప్పులతో బాధపడుతూ గత కొద్ది రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు రోడ్డు కోతకు గురికావడంతో పాటు రోడ్డుపై బురద పేరుకుని ఉండడంతో ఆసుపత్రికి వెళ్లడానికి అంబులెన్స్ వెళ్లలేని పరిస్థితిలో ఇంటి వద్దనే ప్రసవించింది. ఈ విషయం తెలుసుకున్న సర్పంచ్ గ్రామ పంచాయతీ ట్రాక్టర్‌తో తల్లి బిడ్డలను చికిత్స నిమిత్తం బెజ్జూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. గత రెండు సంవత్సరాల క్రితం వర్షాకాలంలో గిరిజన మహిళ ప్రసవ వేధనతో సుస్మీర్ ఒర్రె నిండుగా ప్రవమించడంతో ఎడ్లబండితో ఒర్రెను దాటడానికి కన్నమ్మ కష్టాలను ఎదుర్కోగా, జిల్లెడ గ్రామానికి చెందిన కనాక కల్పన అనే మహిళ అంబులెన్స్ వెళ్లలేక పరిస్థితిలో ప్రసవ వేదనతో ట్రాక్టర్ పై బెజ్జూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వస్తున్న క్రమంలో బురదలో ట్రాక్టర్ కూరుకుపోవడంతో మార్గ మధ్యలోనే ప్రసవించింది. అతి కష్టం మీద బెజ్జూర్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి వచ్చేలోపు పుట్టిన బిడ్డ పురిటిలోనే మరణించింది. ఈ విధంగా గత కొన్ని సంవత్సరాల నుండి గిరిజన గ్రామాల గర్భిణిలు, బాలింతలకు రహదారులు మృత్యుపాషాలుగా మారాయి. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడస్తున్న ఆయా గ్రామాలకు ఇప్పటి వ ర కు



ట్రాక్టర్‌లో వెళ్తున్న బాలింత (ఫైల్)

రో డ్ల తిప్పలు తప్పడం లేదు. ఇది అధికారుల నిర్లక్ష్యమో లేక పాలకుల పట్టింపు లేని తనమో తెలియదు గాని గత కొన్ని సంవత్సరాల నుండి గర్భిణులు, బాలింతలు ఈ రోడ్ల వల్ల కన్నమ్మ కష్టాలు పడుతన్నారు. బాలింతలు వారి మాతృత్వాన్ని కూడా కోల్పోతూన్నరు. అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న తెలంగాణ రాష్ట్రంలో తరాలు గడుస్తున్నా తన తలరాతలు మాత్రం మారడం లేదని ఆయా గిరిజన గ్రామాల ప్రజలు ఆవేదనచెందుతున్నారు. జిల్లెడ, నందిగామ, మురళిగూడ, తదితర గిరిజన గ్రామాలకు ఇప్పటి వరకు పక్కా రోడ్డు సౌకర్యం లేదని వర్షాకాలంలో ఆరోగ్య సమస్యలు వచ్చినట్లుయితే దేవునిపై భారం వేసి కావలసిన సౌకర్యాలను సమకూర్చడంలో ప్రభుత్వాలు విఫలం చెందుతున్నాయి. పల్లెలన్నింటికి రవాణా సౌకర్యాన్ని కల్పించినప్పుడే పల్లెలు అభివృద్ధి చెందుతాయే తప్పా ఓట్ల ముందు వచ్చే వాగ్దానాలతో కానే కాదని, గిరిజన గ్రామాలకు రోడ్లు కావాలంటే ఇంకా ఎంత మంది కడుపు కోతను అనుభవించాలో తెలియడం లేదని వారు ఆవేదన చెందుతున్నారు. భారీ వర్షాల వల్ల వరదలు వచ్చి కొన్ని రోజులు గడుస్తున్న ఇప్పటి వరకు రోడ్లకు మరమ్మతులు చేయలేదని, ప్రజా సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెడుతున్న కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ అధినేతలు కనీస సౌకర్యాలకు నోచుకోని గిరిజన గ్రామాల వైపు దృష్టిసారించి ఒర్రెలపై వంతెనలు నిర్మించి తారు రోడ్లు వేసి తమ బాధలను తీర్చాలని గిరిజన ప్రజలు వేడుకుంటున్నారు.

# వైద్యులకు వందనం...

## శస్త్రచికిత్సతో నడక నేర్పిన వైద్యులు - నిటారుగా నడుస్తున్న చిన్నారి పద్మ



శస్త్రచికిత్సకు ముందు పద్మను పరిక్షిస్తున్న వైద్యులు

**తిర్యాని, ప్రభాతవార్త**

ప్రమాదవశాత్తు మంటలో పడిపోయి తీవ్రంగా గాయపడిన చిన్నారి పద్మ ఇక తాను తోటి పిల్లలాగా నిటారుగా నడువలేనని తన లేత మనమసులోనే కుమిలిపోతుండగా ఆమే తల్లిదండ్రులు సైతం పద్మ పరిస్థితిని చూస్తూ కన్నీళ్ళు పెట్టుకోవడం తప్ప ఇంకేమి చేయలేని నిస్సహయ స్థితిలో ఉండిపోయారు. ఈక్రమంలో పద్మ పరిస్థితిని తెలుసుకున్న వైద్య అధికారులు ప్రభుత్వం తరుపున ఉచితంగా శస్త్ర చికిత్స చేపించడంతో పద్మ ప్రస్తుతం అందరిలాగానే నిటారుగా నడుస్తుండడంతో ఆ చిన్నారి పద్మ ఆనందానికి అవధులు లేవు. ఆమే తల్లిదండ్రులు ఆనందభాష్పాలతో ఇందుకు సహకరించిన అధికారులకు వైద్యులందరికి వందనాలు తెలియజేస్తున్నారు. ఈ చిన్నారి పద్మకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. తిర్యాని మండలంలోని ఆరేగూడ (చోపిడి) ప్రాథమిక పాఠశాలలో ప్రస్తుతం 4వ తరగతి చదువుతున్న పద్మ అనే విద్యార్థిని గత మూడు సంవత్సరాల క్రితం ఇంట్లో ఏర్పాటు చేసిన చలి మంటలో ప్రమాదవశాత్తు పడిపోగా ఆమే ఉదరభాగం కాలిపోయి కాళ్ళు, మెడ భాగం చర్మం అతుక్కుని పోవడంతో నిటారుగా నిలబడటం రాక వంగుతూ నడుస్తూ పద్మ ఎన్నో అవస్థలు పడేది. పాఠశాలకు కూడా కష్టంగా వంగుతూ సడుస్తూనే కష్టంగా వచ్చేది. పద్మ గాయపడినప్పుడు ఆమే తల్లిదండ్రులు వారికి ఉన్నంతలో చికిత్స చేయించారు. కానీ పద్మకు పూర్తి స్థాయిలో శస్త్ర చికిత్సలు చేయించే ఆర్థిక స్థోమతలేకపోవడంతో ఆమే పరిస్థితిని చూసి కన్నీళ్ళు పెట్టుకోవడం తప్ప ఇంకేమీ చేయలేని నిస్సహయ స్థితిలో ఉండిపోయారు. ఈ క్రమంలో పద్మ పరిస్థితిని తెలుసుకున్న ఆర్‌బిఎస్‌కే వైద్యాధికారి కౌటీల్య పాఠశాల సందర్శనకు వెళ్ళి పద్మను పరిక్షించి ఈమే పరిస్థితిని చూసి అప్పటి కుమ్రం భీం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మనోహర్, అప్పటి తిర్యాని సిహెచ్‌సి శ్యాం కు వివరించారు. వెంటనే స్పందించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి తగిన చర్యలు తీసుకుని పద్మ శస్త్ర చికిత్స కోసం కావాల్సిన ఏర్పాట్లను చేశారు. దీంతో వారి సహాయంతో గత అక్టోబర్ 28న ఆర్‌బిఎస్‌కే వైద్యాధికారి కౌటీల్య తిర్యాని అవ్వల్ అంబులెన్స్ ద్వారా హైదరబాద్‌లోని ఆకార్ ఆశా ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు గత నవంబర్ 1న శస్త్ర చికిత్సలు చేసి అతుక్కోని పోయిన చర్మాన్ని తొలగించారు. అలాగే పద్మతో నెల రోజుల పాటు పిజియోతెరపి చేయించారు. దీంతో పద్మ నిటారుగా నడుస్తుంది. గత డిసెంబర్ 22న అక్కడి వైద్యులు పద్మను డిచ్చార్జి చేయడంతో పద్మ తన స్వగ్రామానికి చేరకుంది. పద్మ పరిస్థితిని ఎప్పటికప్పుడు ఫోన్ ద్వారా తెలుకుంటున్న వైద్యాధికారి కౌటీల్య పద్మ ఇంటికి రాగానే ఆమే ఇంటికి వెళ్ళి పద్మ పరిస్థితిని పరిక్షించారు. పద్మ ప్రస్తుతం నిటారుగా నడుస్తుండడంతో పద్మతో పాటు ఆమే తల్లిదండ్రుల, గ్రామస్థుల ఆనందానికి అవధులు లేవు. ఇటీవల పద్మతో పాటు ఆమే తల్లిదండ్రులు స్థానికి సిహెచ్‌సి వైద్యశాలకు వచ్చి వైద్యులను కలిసి శస్త్రచికిత్సకు కృషి చేసిన వైద్యాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ ప్రభుత్వం పేద పిల్లలకు వైద్యం అందించడానికి అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. పిల్లలు అనారోగ్యంతో బాధపడుతున్న, ప్రమాదవశాత్తు గాయపడిన వెంటనే వైద్యశాలకు తీసుకుని రావాలన్నారు. పిల్లలను తల్లింద్రులు నిరాశతో ఇంటివద్దనే ఉంచకోవద్దన్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను సద్వినియోగం చేసుకుంటూ చిన్నారులను ఆరోగ్యంగా ఉంచుకోవాలన్నారు.



వైద్యులకు కృతజ్ఞతలు తెలుపుతున్న పద్మ కుటుంబ సభ్యులు(ఫైల్)

# కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త

## వాయిదా పడిన జడ్పీ సమావేశం

**ఆసిఫాబాద్‌రూరల్, ప్రభాతవార్త**

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఆదివారం జరగాల్సిన జడ్పీ సర్వసభ్య సమావేశం వాయిదా వేసినట్లు జడ్పీసీఈఓ రత్నమాల ఒక ప్రకటనలో తెలిపారు. వాతావరణ పరిస్థితుల దృష్ట్యా గౌరవ సభ్యులు హాజరు కానందున ఈ సమావేశాన్ని వాయిదా వేసినట్లు తెలిపారు. తదుపరి సర్వసభ్య సమావేశం తేదిలను పార్లమెంటు సమావేశాల తర్వాత తెలుపున్నట్లు పేర్కొన్నారు.

## అధ్యాపక పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**ఆసిఫాబాద్‌రూరల్, ప్రభాతవార్త**

జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న రసాయనశాస్త్రం అతిథి అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్టున్నట్లు ప్రిన్సిపల్ అబ్దుల్ ఖలీల్ ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి గాను అభ్యర్థులు రసాయన శాస్త్రం పోస్టుగ్రాడ్యూవేషన్‌తో పాటు బీఈడిలో భౌతిక రసాయనశాస్త్రం ఉన్న వారు అర్హులని పేర్కొన్నారు. నెలకు రూ. 18200 వేతనం ఇవ్వబడుతుందని ఆసక్తి గల అభ్యర్థులు ఆగస్టు 4వ తేదీలోగా కళాశాలలో బయోడాటాతో పాటు ధృవపత్రాల జిరాక్స్ కాపీలను సమర్పించాలన్నారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## జిల్లాలో 30 పోలీస్ యాక్ట్

**ఆసిఫాబాద్, ప్రభాతవార్త**

శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో 30 పోలీస్ యాక్ట్‌ను అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పి సురేష్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోలీస్ యాక్టు ఆగస్టు 1 నుండి 31 వరకు అమలులో ఉంటుందని ఈ నేపథ్యంలో చట్టం ప్రకారం నిషేదాజ్ఞలను ఎవరు కూడా ఉల్లంఘించకుండా సహకరించాలని కోరారు.

## ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని నిరసన

**ఆసిఫాబాద్‌రూరల్, ప్రభాతవార్త**

ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని ఎమ్మార్పిఎస్ జాతీయ ఉపాధ్యాక్షుడు రేగుంట కేశవరావు డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌక్ వద్ద కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వర్షాకాల పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ బిల్లులకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తు మంద కృష్ణమాదిగ ఆదేవాల మేరకు నిర్వహించి 5వ రోజు రిలే నిరాహార దీక్షలో ఎమ్మార్పిఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం మాదిగలు ఎదుర్కొటున్న సమస్యలను దృష్టిలో పెట్టుకుని వర్గీకరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ నాయకులు మహేష్, రాజయ్య, బొందయ్య, యశోద, చిన్నక్క, శాంత, పోశం, అశోక్, తదితరులు ఉన్నారు.



దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఎమ్మార్పిఎస్ నాయకులు

# హరీష్‌రావును కలిసి ఏరియా ఆసుపత్రి వైద్యులు మహేష్‌రావు

**వేములవాడ, ప్రభాతవార్త :** రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావును వేములవాడ ఏరియా ఆసుపత్రి వైద్యబృందం కలిశారు. వేములవాడ ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రేగులపాటి మహేష్‌రావు మరియు వైద్య బృందం ఆదివారం హైదరాబాదులోని మంత్రి హరీష్‌రావు క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. వేములవాడ ఏరియా ఆసుపత్రిలో ఈ ప్రాంత ప్రజలకు అందిస్తున్న సేవలపై మంత్రి వైద్య బృందాన్ని అభినందించారు. మరిన్ని సేవా కార్యక్రమాలతో ముందుకు వెళ్లాలని వైద్యులను వెన్నుతట్టి ప్రోత్సహించారు. అవసరమైన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని సూచించారు. సూపరిండెంట్ మహేష్‌రావుని మంత్రి శాలువాతో సత్కరించి అభినందించారు. అనంతరం రాజన్న చిత్రపటం ప్రసాదాన్ని మంత్రికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్ మహేష్‌రావు, వైద్యులు తిరుపతి, అనిల్ కుమార్, సంతోష్‌చారి తదితరులు ఉన్నారు.



# ఆరుగురు అంతర్ జిల్లా విద్యుత్ మోటర్ దొంగలు అరెస్ట్

**- రూ.30 లక్షల విలువ గల మోటర్లు కార్లు స్వాధీనం**

**పెగడపల్లి - ప్రభాతవార్త :** కరెంట్ మోటర్లు లక్ష్యంగా చోరీలకు పాల్పడుతున్న ఆరుగురు అంతర్ జిల్లా దొంగలను ఆదివారం పెగడపల్లి పోలీసులు అరెస్ట్ చేసినట్లు జగిత్యాల డిఎస్పీ ప్రకాష్ తెలిపారు. విలేకరుల సమావేశంలో జగిత్యాల డిఎస్పీ ప్రకాష్ మాట్లాడుతూ నిందితుల నుండి రూ.30 లక్షల విలువ గల 101 విద్యుత్ మోటర్లు, రెండు కార్లను స్వాధినం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులు అల్లెపు లక్ష్మణ్ మెట్‌పల్లి, గాజమ్ రవి, ఆలకుంటా శ్రీకాంత్, అలకుంటా సంతోష్, సంపంగి ప్రవీన్, అలకుంటా మహేష్‌లు నిజమాబాద్ జిల్లా ఆర్మూర్ గ్రామానికి చెందిన వారు అన్నారు. నిందితులు ఆర్మూర్ గ్రామానికి ఒకే ప్రాంతాకి చెందిన వారు కావటంతో వారి మధ్య స్నేహం కుదిరింది వారందరు డ్రైవర్లుగా పని చేస్తూ జల్సాలకు అలవాటు పడటంతో వచ్చిన డబ్బులు చాలకపోగా ఎలాగైన అక్రమంగా డబ్బు సంపాదించాలని వారు మెట్‌పల్లిలలో రెండు స్విఫ్ట కార్లను అద్దెకు తీసుకొని జగిత్యాల జిల్లాలో గల పెగడపల్లి, మల్యాల, జగిత్యాల, గొల్లపెల్లి, రాయికల్, సారంగపూర్, కరీంనగర్ జిల్లాలోని చొప్పదండి మండలంలోని వివిధ గ్రామాలలో ఎస్సారెస్పీ కాలువకు, వరద కాలువకు ఉన్న రైతుల విద్యుత్ మోటర్లను దొంగిలించి వాటిలో కొన్నిటిని నిందింతుడైన మెట్‌పల్లి





గ్రామానికి చెందిన ఆడెపు లక్ష్మన్ దగ్గర దాచారు. మిగిలిన వాటిని పెగడపల్లి మండలంలోని నందగిరి గ్రామం వద్ద గల ఎస్సారెస్పీ కాలువ దగ్గర చెట్ల పొదలలో మోటర్లను దాచిపెట్టి వాటిపై గడ్డి వేసి ఉంచారన్నారు. ఆదివారం నందగిరి గ్రామం కాలువ దగ్గర దాచి పెట్టిన మోటర్లను పెగడపల్లి నుండి రెండు కార్లలో మోటర్లను తీసుకెళ్లుండగా పెగడపల్లి నంది చౌరస్తాలో పోలీసులు తనిఖీ చేస్తుండగా అనుమానంగా కనిపించటంతో నిందితులను విచారించగా మోటర్లు దొంగిలించి తీసుకెళ్తున్నట్లు నేరాన్ని ఒప్పుకున్నారు. నిందితులను అరెస్ట్ చేసి కేసూలు నమోదు చేసి కోర్టు ముందు హజరు పరుస్తున్నట్లు డిఎస్పీ తెలిపారు. విద్యుత్ మోటర్ల దొంగలను చాకచాక్యంగా వ్యవహరించి పట్టుకున్న మల్యాల సిఐ రమణమూర్తి, పెగడపల్లి ఎస్ఐ కొక్కుల శ్వేత, మల్యాల ఎస్ఐ చీరంజీవి, కొడిమ్యాల ఎస్ఐ వెంకటేశ్వర్ రావు, ఎఎస్ఐ సత్తయ్య, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ రెడ్డి, కానిస్టేబుల్ ఉదయ్, సంపత్, వెంకటేష్, తిరుపతి, ఎల్లయ్య, సుమన్, వేణుగోపాల్, రాజేంధర్, చంద్రశేఖర్, హోం గార్డు రాజు, డ్రైవర్ గంగ రాజులను ప్రత్యేకంగా డిఎస్పీ అభినంధించారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి : జిల్లా వైద్యాధికారి

**రామగిరి-ప్రభాతవార్త:** వర్షాకాలంలో ప్రభిలే సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తలో ఉండాలని జిల్లా వైద్యాధికారి బండి ప్రమోద్ కుమార్ ఆదివారం అన్నారు. వివరాల్లోకి వెళ్ళితే రామగిరి మండలంలోని నాగేపల్లి, బేగంపేట్ గ్రామాల్లో పేరుగుతున్న డెంగ్యూ, వైరల్ ఫివర్ కేసులతో జిల్లా కలెక్టర్ ఆదేశాలతో రామగిరి మండలం పంచాయితీ అధికారి కాటం భాస్కర్ పర్యవేక్షణలో ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా శానిటైజర్, వైద్యశిబిరం కార్యక్రమాలను నిర్వహించగా జిల్లా అధికారులు వైద్యాధికారి బండి ప్రమోద్ కమార్, పంచాయితీ అధికారి చంద్రమౌళి, డిఎల్‌పిఓ సురేష్ బాబు, ఎంపిపి దేవక్కలు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ రెండు గ్రామాల్లో గత రెండు రోజులుగా ప్రబులుతున్న వ్యాధుల పట్ల జిల్లా కలెక్టర్ ప్రత్యేక క్యాంపులను నిర్వహించి ప్రజల్లో అవగ్రహనలు కల్పించాలని సూచనలతో ఈ ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమం ద్వారా ఇంటింటికి తిరుగుతూ ప్రజల్లో అవగ్రహనలను కల్పించారు. అందులో భాగంగా ఇంటి పరిసరా



ప్రాంతాల్లో ప్లాస్టిక్ వస్తువులు, అదే విధంగా నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని ప్రతి ఇంటింటికి వేళ్ళి అవగ్రహనలు కల్పించారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచులు కొండవేన ఓదేలు యాదవ్, బుర్ర పద్మ, ఇతర శాఖల అధికారులతో పాటు తదితర మండలలా, గ్రామాల అధికారులున్నారు.

# భక్తుల మనోభావాలను గుర్తించి దర్శనాలు కల్పించాలి

**- బిజెపి పట్టణ అధ్యక్షులు సంతోష్‌బాబు**

**వేములవాడ, ప్రభాతవార్త :**

వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి ఆలయంలో భక్తుల మనోభావాలను గుర్తించి దర్శనాలు కల్పించాలని బిజెపి పట్టణ అధ్యక్షులు సంతోష్‌బాబు అన్నారు. ఆదివారం ఆలయ ఏఈవోకు బిజెపి నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులు రద్దీగా ఉన్న రోజుల్లో సోమవారం, శుక్రవారం ఆర్జిత సేవలు కుంకుమపూజ, అన్నపూజ, స్పర్శ దర్శనం నిలిపివేస్తూ ఆగమశాస్త్రాన్ని విరుద్ధంగా గండా దీపాన్ని కూడా స్థాన మార్పిడి ఏశారన్నారు. భక్తులు ఎంతో భక్తితో దేవాలయంలో ప్రత్యేకమైన కోడెమొక్కు విషయంలో పేద, సామాన్య, మహిళా భక్తులు ఇబ్బంది పడడం, కోడెను కట్టే వళ్లుబండ దగ్గర స్థలం ఇరుకుగా ఉండటంతో కొన్ని సందర్భాల్లో కోడెలు భక్తులపై దూసు కెళ్లడం, అటు భక్తులు ఇటు కోడెలు గాయపడడంలాంటి సందర్భాలు అనేకం జరిగాయన్నారు. దేవాలయంలో భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని ఏవిధం గానైతే మూడు రోజుల పాటు ఆర్జిత సేవలు నిలిపివేశారో అదేవిధంగా కోడెల ను కట్టు వళ్లుబండ దగ్గర స్థలం ఇరుకుగా ఉండడం వల్ల



భక్తుల రద్దీగా ఉండే మూడు రోజులు దేవాలయంలో ఉన్న దర్గాను బంద్ చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ముప్పిడి శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి పిన్నింటి హన్మాండ్లు, ఓబిసి అధ్యక్షులు నామాల శేఖర్, కోరెపు నరేష్, సగ్గు రాహు ల్, బిళ్ళ కృష్ణ, అన్నం నర్సయ్య, బిజెపి నాయకులు, పాల్గొన్నారు.

# మంచి ప్రణాళిక విజయానికి సోపానం

**- స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ రవికుమార్**



**వేములవాడ, ప్రభాతవార్త :** మంచి ప్రణాళిక విజయానికి సోపానం అని స్పెషల్ బ్రాంచి డిఎస్పీ రవికుమార్ అన్నారు. జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్దే ఆదేశాల మేరకు స్పెషల్ బ్రాంచి డీఎస్పీ రవికుమార్ ఆధ్వర్యంలో ఆదివారం అగ్రహారం డిగ్రీ కళాశాలలో రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఎస్ఐ ఉద్యోగాలకు సన్నద్ధం అవుతున్న అభ్యర్థులకు మాక్ టెస్టు నిర్వహించారు. అనంతరం డీఎస్పీ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాలకై సన్నద్ధం అవుతున్న అభ్యర్థులు సరైన ప్రణాళికతో చదివి ప్రభుత్వ ఉద్యోగం కల సాకారం చేసుకోవచ్చన్నారు. జీవితంలో క్రమశిక్షణ కలిగి ఉండి, పట్టుదలతో శ్రమిస్తే సులభంగా లక్ష్యాలను సాధించవచ్చన్నారు. చక్కని ప్రణాళికతో చదవాలని అలాగే ఇలాంటి మాక్ టెస్టులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మాక్ టెస్టు పరీక్షకు హాజరైన సుమారు 300 మంది అభ్యర్థులు హాజరు కావడం జరిగిందన్నారు. ప్రతిఒక్కరికి ఉద్యోగం చేయాలనే తాపత్రయం ఉంటుంది కానీ ఏ ఉద్యోగం చేయాలని ఎవరిని నమ్మాలో తెలియక చాలా మంది మోసపోతుంటారని, ఎవరైనా డబ్బులకు గవర్నమెంట్ ఉద్యోగాలు ఇస్తామని చెప్పితే నమ్మవద్దని అలా ఎవరైనా ఉద్యోగాలు ఇస్తామని చెబితే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

# ప్రజలందరికీ అండగా టిఆర్ఎస్ పార్టీ

**- తెరాస జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య**

**ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ తెరాస పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని తెరాస పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన ఎనిమిది మంది లబ్ధిదారులకు మంజూరైన సీఎం సహాయనిధి చెక్కులను ఆదివారం వారి ఇంటికి వెళ్లి అందజేశారు. మండల కేంద్రానికి చెందిన కె.భీమయ్య కు 40 వేలు, సద్ది భార్గవికి 19 వేలు, ఎండీ ఆధ్యా బేగంకు 22,500లు జి.లక్ష్మారెడ్డికి రూ.16,500లు, నేవూరి రాహుల్‌రెడ్డికి రూ.22,500లు, ఎస్.మానసకు రూ.30 వేలు, మిరియాలకర్ రూపారాణికి రూ.60 వేలు, మద్దుల కల్పనకు రూ.50 వేలు మంజూరు కాగా వారికి చెక్కులను అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు రెండు మూడు నెలలలోపల వైద్యం కోసం అయిన ఖర్చుల నుంచి పూర్తిగా కాకపోయినా వీలైనంత ఎక్కువగా లబ్ధిదారులకు మంజూరు ఇస్తున్న ఏకైక ప్రభుత్వం తెరాస ప్రభుతం అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు అనంతరం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల స్థితిగతులను తెలిసిన ముఖ్యమంత్రి కాబట్టి, ఆసుపత్రి పాలై వైద్య ఖర్చుల కోసం ఇబ్బందులు పడుతున్న కుటుంబాల పరిస్థితిని గమనించి సీఎం కేసీఆర్, మంత్రి కేటిఆర్ అందరికీ అండగా ఉండాలనే ఉద్దేశ్యంతో వైద్య సహాయం కోసం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రజలకు అండగా నిలుస్తున్నారన్నారు. చెక్కుల మంజూరు పట్ల సీఎం కేసీఆర్, మంత్రి కేటిఆర్‌లకు లబ్ధిదారుల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట సింగిల్విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి, ఎంపిటిసి సభ్యురాలు ఎలగందుల అనసూయ నర్సింలు, మండల టిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు మురళిమోహన్‌గౌడ్, సింగిల్విండో డైరెక్టర్ నేవూరి వెంకట నరసింహారెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఎడ్ల సందీప్, బీసీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి చామంతుల అనిల్, వార్డు సభ్యులు ద్యాగం లక్ష్మీనారాయణ, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మేగి నర్సయ్య, పందిర్ల పర్శరాములుగౌడ్, అఫ్జల్, గంట బాలగౌడ్ పాల్గొన్నారు.

